

నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
శుక్రవారం
14-6-2024
పేజీలు 6
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

ఐ లవ్ వైసీపీ అంటున్న విశాఖ కలెక్టర్!

-ఒంటెత్తు పోకడలతో అధికారులు
-కలెక్టర్‌ను నిలదీస్తామంటున్న కూటమి నేతలు

సూర్య ప్రతినిధి, విశాఖపట్నం

కైలాసగిరిపై 'ఐ లవ్ కైలాసగిరి' పేరిట లక్షల రూపాయల ఖర్చుతో ఆధునికి హంగులతో ఏర్పాటు చేసిన వ్యూ పాయింట్‌ను ప్రజా ప్రతినిధులతో సంబంధం లేకుండా జిల్లా కలెక్టర్ మల్లికార్జున ప్రారంభించడం వివాదాస్పదంగా మారింది. ఓవైపు ప్రజాప్రతినిధులంతా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారోత్సవానికి హాజరైన సమయంలో వారికి సంబంధం లేకుండా, కనీసం లోకల్ ఎమ్మెల్యేకి సమాచారం ఇవ్వకుండా కలెక్టర్ ఎలా ప్రారంభిస్తారని కొత్తగా అధికారంలోకి వచ్చిన కూటమి నేతలు ప్రశ్నిస్తున్నారు. విశాఖ నుంచి నాలుగో పర్యాయం వరుసగా విజయం సాధించిన తెలుగుదేశం సీనియర్ నేత వెలగపూడి రామకృష్ణబాబు నియోజక వర్గం పరిధిలోకి కైలాసగిరి వస్తుంది. ఆయనకు సమాచారం లేదని, ఆహ్వానించలేదని ఆయనతో పాటు ఆయన వర్గీయులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలా ప్రజాప్రతినిధులకు తెలియ కుండా అధికారులు నిర్ణయాలు తీసుకోవడం, ప్రారంభోత్సవాలు చేయడం నిబంధనలకు విరుద్ధమని, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసు కువెళతానని ఆయన అంటున్నారు. దీనిపై ఇప్పటికే అమరావతి పెద్దల దృష్టిలో పెట్టినట్టు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఆయనపై అనేక అరోపణలు వెల్లువెత్తినా ప్రభుత్వ పెద్దల అండదండల వల్లే ఆయనపై చర్యలు లేవన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. కనీసం గత ప్రభుత్వ హయాంలో జిల్లా మంత్రుల మాటను సైతం ఆయన బేఖాతరు చేస్తూ ఒంటెత్తు పోకడల నిర్ణయాలు తీసుకునేవారన్న ఆరోపణలు అనేకం. ఉడా చైర్మన్ పోస్టుకు ఇన్చార్జిగా గతంలో వ్యవహరించిన కలెక్టర్ మల్లికార్జున అక్కడి నిధులు రెండు కోట్ల రూపాయలతో విశాఖ ఆర్ కే బీచ్ లో పర్యావరణ, అగ్నిమాపక నిబంధనలకు విరుద్ధంగా ఫ్లోటింగ్ బ్రిడ్జిని ఏర్పాటు చేశారు. సరైన ప్రమాణాలు పాటించ కుండా, జాగ్రత్తలు తీసుకోకుండా ఏర్పాటు చేసిన ఈ బ్రిడ్జి కట్టిన రెండో రోజే కనీసం ఒక్క పర్యాటకుడు కూడా ఎక్కకుండానే మూడు ముక్కలైంది. కష్టపడి వాటిని జాయింట్ చేసిన తరవాత కూడా విడిపోవడంతో చివరికి చేసేది ఏమీ లేక పీకి మూలన పడేశారు. రెండు కోట్ల రూపాయల ప్రజాధనంతో ఏర్పాటు చేసిన ఈ బ్రిడ్జికి పూర్తిగా కలెక్టర్ బాధ్యుడు కావడంతో ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌ను కూటమి నేతల నుంచి వినిపిస్తోంది. వారం రోజుల్లో కలెక్టర్ వ్యవహారం తేలుస్తామంటూ కూటమి నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.

విశాఖలో ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయం

విశాఖపట్నం, జూన్ 13, మేజర్‌న్యూస్: విశాఖపట్నంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేయనున్నారు. నగరంలోని వీఎంఆర్డీఏ భవనంలో ఈ కార్యాలయం ఏర్పాటు చేయాలని ఆర్బీఐ అధికారులు భావిస్తున్నారు. ఆ భవనంలోని ఐదో అంతస్తును కేటాయించాల్సిందిగా మిగతా 2లో

'కళ' తప్పిన ఉత్తరాంధ్ర

-బొత్స సామ్రాజ్యాన్ని బద్దలుకొట్టిన యోధుడు
-వైఎస్సార్సీపీ ఉనికిని ప్రశ్నార్థకం చేసిన ధీరుడు
-తూర్పు కాపులకు సామాజిక వర్గానికి ఆరాధ్యుడు
-ఎన్టీఆర్ ప్రభుత్వంలో హోంమంత్రిగా చేసిన సీనియర్
-జిల్లాలో వైఎస్సార్సీపీ కౌంటర్ ఇవ్వడానికి అవకాశం ఇచ్చిన టిడిపి
-మంత్రివర్గంలోకి కళా అడుగుపెడితే సామాజికవర్గంపై పట్టు మరింతగా

సూర్య ఉత్తరాంధ్ర ప్రతినిధి

విజయనగరం జిల్లాలో వైఎస్సార్సీపీ కంచుకోటను బద్దలు కొట్టడంతో కళా వెంకట్రావు పాత్ర ఎనలేనిది. నియోజకవర్గాల్లోని క్యాడర్ ను ఒక్కటిగా చేసి.. తన సామాజిక వర్గంలోని యువతను అత్యంత చైతన్యవంతం చేసి అత్యంత బలమైన బొత్స సత్యన్నారాయణ సామ్రాజ్యాన్ని బద్దలు కొట్టగలిగారంటే ఏ స్థాయిలో శ్రమించారో ఊహకే అందదు. ఒక రకంగా చెప్పాలంటే విజయనగరం జిల్లాలో తూర్పుకాపు సామాజిక వర్గానికి కళా వెంకట్రావు ఆరాధ్యుడే. ఆయన మిగతా 2లో

విద్యార్థుల బంగారు భవిష్యత్తే లక్ష్యంగా పని చేయాలి!

- వసతి గృహాలలో వార్డెన్‌లకు దిశా నిర్దేశాలు - సాంఘిక, బీసీ సంక్షేమ అధికారులతో జిల్లా కలెక్టర్ మల్లికార్జున - విద్యార్థుల అభ్యున్నతి కోసం కృషి చేయాలని హితవు

విశాఖపట్నం, జూన్ 13, మేజర్‌న్యూస్: విద్యార్థుల బంగారు భవిష్యత్తే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించుకొని పని చేయాలని, వారి అభ్యున్నతి కోసం ప్రత్యేక సమయం కేటాయించి ఉత్తమ సేవలందించాలని సాంఘిక సంక్షేమ మరియు బీసీ సంక్షేమ శాఖల అధికారులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున అన్నారు. సాంఘిక సంక్షేమ మరియు బీసీ సంక్షేమ శాఖల వసతి గృహాలలో ఆహ్లాదకర వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. విద్యార్థుల మానసిక, శారీరక ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు. వసతి గృహాలలో ఉండే విద్యార్థులను కంటికి రెప్పలా చూసుకోవాలని, వారిలో అన్ని రకాల నైపుణ్యాలు పెంపొందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. విద్యా సంవత్సరం మొదలైన క్రమంలో సాంఘిక, బీసీ సంక్షేమ శాఖ వసతి గృహాలలో కల్పించాల్సిన వసతులు, చేయాల్సిన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టరేట్ మీటింగ్ హాలులో జిల్లా కలెక్టర్ మిగతా 2లో

ఆస్తులు కాపాడే ప్రభుత్వమిది..!

-ఉత్తరాంధ్ర ప్రజల తీర్పుతో మరింత బాధ్యత -అసైన్డ్ భూ కుంభకోణాలపై దర్యాప్తు చేస్తాం - విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

విశాఖపట్నం, జూన్ 13, మేజర్‌న్యూస్: ఉత్తరాంధ్ర ప్రజల తీర్పుతో మరింత బాధ్యత పెరిగింది అని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి కి ఉత్తరాంధ్ర ప్రజలు భారీ మెజారిటీ ఇచ్చారని అందుకు తగ్గట్టుగా తాము పని చేస్తామన్నారు. చంద్రబాబు విశాఖను ఆర్థిక రాజధానిగా ప్రకటించడం ఆనందం కలుగజేసిందని, విశాఖను ఆర్థిక రాజధానిగా ప్రకటించినందుకు చంద్రబాబు కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. టికెట్లు , పదవుల విషయంలో చంద్రబాబు ఉత్తరాంధ్రకు పెద్ద పీట వేశారని చెప్పారు. చంద్రబాబు నాయకత్వం రాష్ట్రానికి అవసరమని ఇతర రాష్ట్రాలలో ఉన్న ప్రజలు వచ్చి ఓట్లు వేశారన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి తామంతా మిగతా 2లో

కేంద్ర మంత్రిగా రామ్మోహన్ నాయుడు బాధ్యతలు

- సామాన్యుడికి విమానం
- భోగాపురం ఎయిర్ పోర్ట్ పనులు పూర్తి

శ్రీకాకుళం, జూన్ 13 మేజర్‌న్యూస్: తనకు అప్పగించిన పౌర విమానాయన మంత్రిత్వ శాఖ సంపూర్ణ న్యాయం చేస్తానని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ఢిల్లీలోని రాజీవ్ గాంధీ భవన్లో పౌర విమానాయన మా శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ క్యాబినెట్లో అత్యం త చిన్న వయసులో ఉన్న నాపై బాధ్యత పెట్టారన్నారు. ఇది యువతపై ప్రధాని ఉన్న నమ్మకం అన్నా రు. పౌర విమానయన శాఖ ఇచ్చిన ప్రధానికి కృతజ్ఞత తెలుపు తున్నట్లు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు .సామాన్యుడికి ఈజీ ఆఫ్ ప్లేయింగ్ తీసుకొస్తానన్నారు .ప్రయాణికుడి భద్రత ,సౌకర్యం మిగతా 2లో

ఇసుక అక్రమ రవాణాపై కన్నెర్ర

14 లారీలు స్వాధీనం చేసుకున్న ఎస్ఇబి అధికారులు

నరసన్నపేట, జూన్ 13, మేజర్ న్యూస్: నరసన్నపేట మండలం బుచ్చి పేట ఇసుక ర్యాంపు వద్ద ఇసుక అక్రమంగా తరలిస్తున్న 14 లారీలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసిన ఎస్సీబీ అధికారులు గత ఐదు రోజులుగా పెద్ద ఎత్తున ఇసుక అక్రమంగా తరలిపోతుందని అందిన సమాచారం మేరకు గురువారం ఉదయం ఎస్ ఈ బి అధికారులు దాడులు నిర్వహించి 14 లారీలను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులలో ఎస్ ఇ బి, సి. ఐ శరత్ కుమార్ ఎస్సై కావ్య సిబ్బంది పాల్గొన్నా రు. గత కొంతకాలంగా ఇసుక అక్రమ వ్యాపారం మూడు మిగతా 2లో

మందుబాబులకు అడ్డాగా మారుతున్న..
హౌసింగ్ బోర్డ్ కాలనీ పార్క్

గాజువాక, జూన్ 13, మేజర్‌న్యూస్: జీవీఎంసీ 76 హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న పార్కు మందుబాబులకు అడ్డాగా మారుతుంది. ఒక పక్క పార్కు అభివృద్ధి పనులు జోరుగా జరుగుతున్న మరోపక్క మందుబాబులు మాత్రం సాయంత్రం అయ్యేసరికి వీరంగం సృష్టిస్తున్నారు. పార్కు చుట్టుపక్కల విద్యుత్ దీపా లేకపోవడంతో చీకటి పడేసరికి మందుబాబులు ఇక్కడకు చేరుకొని పార్కు ఆవరణలో మద్యం సేవిస్తున్నారు. మద్యం సేవిస్తూ మద్యం సీశాలను పగలగొడుతున్నారనీ స్థానిక మహిళలు ఆరోపిస్తున్నారు. దీంతో చుట్టుపక్కల కాలనీవాసులు భయాందోళన చెందుతున్నారు. సాయంత్రం వేళలో బ్లూకోట్ పోలీసులు ఈ ప్రాంతాలలో పూర్తిగా గస్తీ నిర్వహించకపోవడంతో ఇటీవల కాలంలో మందుబాబులు జోరు పార్కు ఆవరణలో ఎక్కువ అవుతుందని స్థానికులు చెబుతున్నారు. పోలీసులు దీనిపై దృష్టి సారించి గస్తి ఏర్పాటు చేయాలని మందుబాబులకు చెక్ పెట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

అలర్ట్ అయిన వైసీపీ!
రంగంలోకి వైవీ సుబ్బారెడ్డి

విశాఖపట్నం, జూన్ 13, మేజర్‌న్యూస్: గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లతో వైవీ సుబ్బారెడ్డి ప్రత్యేక సమావేశం మేయర్ పీఠంపై కూటమి కన్నేయడంతో అలర్ట్ అయిన వైసీపీ ఎటువంటి అపోహలకు ప్రలోభాలకు ఆస్కారం ఇవ్వవద్దని కార్పొరేటర్లకు సుబ్బారెడ్డి సూచన గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లతో వైసీపీ రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు.. మేయర్ పీఠంపై కూటమి కన్నేయడంతో అలర్ట్ అయిన వైసీపీ.. వైవీని రంగంలోకి దింపింది.. కార్పొరేటర్లలో కొంత మంది టీడీపీ, జనసేనకు టచ్ లో వున్నారని విస్తృత ప్రచారం నేపథ్యంలో.. వైవీ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది.. ఎటువంటి అపోహలకు, ప్రలోభాలకు ఆస్కారం ఇవ్వవద్దని కార్పొరేటర్లకు సూచించారు సుబ్బారెడ్డి.. ఈ సమావేశంలో మాజీమంత్రి అమర్నాథ్ పాల్గొన్నారు.

కమనీయం అప్పన్న కల్యాణం సింహాచలం

శ్రీ వరాహ లక్ష్మి నృసింహ స్వామి వారి దేవస్థానం

విశాఖపట్నం, జూన్ 13, మేజర్‌న్యూస్: శ్రీ శ్రీ శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి నిత్య కల్యాణం నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దే వేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనా లతో కార్యక్ర మానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూత న యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాం గళ్యధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయం గా జరిపించారు. మంత్రపుష్పం, మం గళాశాస నాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవ స్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

'కళ' తప్పిన ఉత్తరాంధ్ర

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశిస్తే పలకని యువత లేదు. కదలని నాయకుడు లేదు. ఆయనవెనుకు బలం, బలగంతోనే చీపురుపల్లిలో బొత్స కంచుకోటను బద్దలకొట్టగలిగారు. ఇప్పటి వరకూ విజయనగరం జిల్లాలో మకుటం లేని మహరాజు వెలుగొందిన వైఎస్సార్సీపీ పార్టీని ప్రక్షాళనం చేయడానికి కళా పడిన శ్రమ అంతా ఇంతా కాదు. వైఎస్సార్సీపీ అనేకంటే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు ఒకరంగా కుడిబుజంగా వున్న బొత్సా రాజకీయ భవితవ్యాన్ని కూడా కళా తన రాజకీయ బలం, సామాజిక బలంతో ఢీ కొట్టగలిగారు. ఇలాంటి సందర్భంలో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన కూటమి ప్రభుత్వంలో కళాకి మంత్రి పదవి లేకపోవడం నియోజకవర్గం నుంచి సామాజిక వర్గంలోని రాష్ట్ర నాయకత్వం వరకూ అందరూ అత్యంత నిరాశ, నిస్పృహలతో రగిలిపోతున్నారు. ఎన్టీఆర్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు కళా హెూంమంత్రిగా కూడా పనిచేసి ఉత్తరాంధ్ర రాష్ట్ర రాజకీయ చిత్రపటంలో ఒక గుర్తింపు వచ్చేలా చేశారు. తరువాత మళ్లీ ఇన్నేళ్లకు తమకు తిరుగులేదని, తమ వర్గాన్ని కాదని ఏ పార్టీ గెలవదని కోట్ల రూపాయలు బెట్టింగులు కట్టిన వైఎస్సార్సీపీ వర్గాన్ని చిత్తుగా ఓడించడంలోనూ అత్యంత చారచక్యంగా వ్యవహరించారు. ఈయన ఎన్నికల్లో నిలబడటానికి కొద్ది నెలలకు ముందు.

వైఎస్సార్సీపీలో యువత పెద్ద ఎత్తున కళా వెంట వచ్చేశారు. అందులో ప్రముఖంగా ఉత్తరాంధ్ర విద్యార్థి సేన అధ్యక్షులు డా. సుంకరి రమణమూర్తిలాంటి వారు కూడా వచ్చి కళా గెలుపు కోసం పార్టీ అభివృద్ధి కోసం ఎంతో చక్కగా పనిచేశారు. అటు విశాఖ ఎంపీ సుంకర్ కీలక పాత్ర పోషించారు. గెలుపులో కూడా ఆంధ్రయూనివర్శిటీ వేదికగా ఎందరో ఉన్నత విద్యావంతులకు సపరిచితుడుగా ఉండటమే కాకుండా తూర్పుకాపులందరినీ ఏకం చేసి కళా గెలుపులో తన వంతు భాధ్యతను నెరవేర్చడంలో సఫలీకృతులు అయ్యారు. పెద్దఎత్తు క్యాడర్ అంతా వచ్చినపుడే కళాను భారీ మెజార్టీతో గెలిపించి విజయనగరం జిల్లాకి పూర్వ వైభవాన్ని తీసుకు వస్తామని చెప్పి మరీ పార్టీలోని అన్ని స్థానాలను గెలవడానికి కారణం అయ్యారు. ఇప్పుడు వారంతా కళాకి మంత్రి పదవి దక్కకపోయేసరికి నీరుగారిపోయారు. ఇంత కష్టపడి పార్టీకోసం పనిచేసిన అత్యంత సీనియర్ ని మంత్రి మండలిలోకి తీసుకోకపోవడంపైనా పెదవి విరుస్తున్నారు. ఒకరకంగా పార్టీలోకి ఎందుకొచ్చామా అనే అనుమానాలను కూడా క్యాడర్ అంతా వ్యక్తం చేస్తున్నారంటే తమ నాయకుడికి మంత్రి పదవి విషయంలో ఏ స్థాయిలో ఆవేదనకు గురవుతున్నారో అర్థం చేసుకోవచ్చు. టిడిపి అధిష్టానం తక్షణమే తూర్పుకాపు సామాజిక వర్గానికి న్యాయం చేయడం కోసమైనా కళాకి మంత్రి పదవిని ఇవ్వాలని క్యాడర్ మొత్తం ముక్త కంఠంతో అధిష్టానాన్ని కోరుతున్నారు. ఎమ్మెల్యే కొండపల్లి శ్రీనివాస్ లాంటి వ్యక్తులకు మంత్రిపదువులు ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేస్తూనే తమ నాయకుడు, బీసీలకు అండగా ఉండే పెద్దాయన కళా వెంకట్రావుకి మంత్రి పదవి దక్కకపోవడంపైనా ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధిష్టానం. పునరాలోచించి కళాకు మంత్రిపదవి లేదా, స్పీకర్ పదవినైనా కట్టబెట్టాలని ఉత్తరాంధ్ర విద్యార్థి సేన అధ్యక్షులు సుంకరి రమణమూర్తి అధినేత చంద్రబాబునాయుడుని కోరుతున్నారు. ఆయనకు మంత్రిపదవి ఇవ్వడం ద్వారా ఉత్తరాంధ్ర నేతలకు సముచిత స్థానం ఇచ్చినట్టు అవుతుందని కూడా అంటున్నారు. మరో వైపు అయ్యన్నపాత్రులు, గంటాశ్రీనివాస్ లాంటి వ్యక్తులకు మంత్రిపదవులు దక్కకపోవడంపైనా విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో క్యాడర్ కూడా తీవ్ర నిరాశతో ఉన్నారు. ఈ తరుణంలో అధినేత చంద్రబాబు తీసుకునే నిర్ణయంపై క్యాడర్ మొత్తం ఆశలు పెట్టుకుంది. ఉత్తరాంధ్రకు పూర్వవైభవం వస్తుందని ఆశపడిన క్యాడర్ కి కళావిహీనం అయిపోతుందనే భయం వీరిని వెంటాడుతోంది.

విద్యార్థుల బంగారు భవిష్యత్తే లక్ష్యంగా పని చేయాలి!

(మొదటి పేజీ తరువాయి)

గురువారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వసతి గృహాలలో ఉండే విద్యార్థులకు మంచి అలవాట్లు అలవడేలా చర్యలు తీసుకోవాలని, ఉదయమే వ్యాయామం, యోగా చేసేలా, దినపత్రికలు చదివేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలని, విలువలు నేర్పాలని చెప్పారు. వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, మంచి పోషకాహారం అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త వహించి అప్రమత్తంగా ఉండే విదంగా చర్యలు తీసుకోమని ఆదేశించడమైనది. సోషల్ మీడియా ప్రభావం పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఎప్పటికప్పుడు అడ్వైజరీ బోర్డు మీటింగ్లు పెట్టాలని, అధికారులంతా సమన్వయంతో వెళ్లి ఉత్తమ సేవలందించాలని సూచించారు. విద్యార్థుల్లో మానసిక ధైర్యం నింపాలని, స్వతహాగా వారి పనులు వారే చేసుకునేలా తర్ఫీదు ఇవ్వాలని చెప్పారు. క్రమశిక్షణ అలవడేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిపుణుల సహకారంతో ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని, వారిలో మనోబలం నింపే ప్రయత్నం చేయాలని హితవు పలికారు. ఈ సమావేశంలో భాగంగా సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు రామారావు మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు జిల్లా కలెక్టర్ చొరవతో విశాఖ విద్యా వసతి వికాసం పేరుతో సాంఘిక, బీసీ సంక్షేమ శాఖ వసతి గృహాలలో చదివే విద్యార్థుల సౌకర్యార్థం రూ.10. 82 కోట్లతో 29 వసతి గృహాల్లో అభివృద్ధి పనులు చేపట్టి ప్రత్యేక వసతులు కల్పించామని గుర్తు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పలు అంశాలపై

మాట్లాడుతూ శాశ్వత తాగునీటి సదుపాయం ఉండేలా వాటర్ ప్యూరిఫైర్ ప్లాంట్లు పెడతామని, భోజన శాలలు ఆధునికీకరణ పనులు చేపడతామని, మరుగుదొడ్లలో గ్రీజర్లు అమర్చుతామని చెప్పారు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ అందరికీ క్రీడా పరికరాలు అందిస్తామన్నారు. వారికి కావాల్సిన అన్ని రకాల మౌలిక వసతులు కల్పించేందుకు యంత్రాంగం తరఫున కావాల్సిన తోడ్పాటు అందిస్తామని, అధికారులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ప్రత్యేక కృషి చేయాలని సూచించారు. పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని, వంద శాతం అడ్మిషన్లు పూర్తి చేయాలని హితవు పలికారు. సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రామారావు, బీసీ వెల్ఫేర్ అధికారిణి శ్రీదేవి, డీఈవో చంద్రకళ, హాస్టల్ వార్డెన్ లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భవిత కేంద్రంలో ఆయా పోస్ట్ ఎంపిక

నెల్లిమం, జూన్ 13, మేజర్న్యూస్: మండలంలోని భవిత కేంద్రంలో ఆయా పోస్టు నియామకం కొరకు. నెల్లిమర్ల భవిత కేంద్రంలోచదువుతున్న విద్యార్థి తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఎంఈఓ యు ఎస్ ఎన్ మూర్తి ,మాట్లాడుతూ పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యక్షమైన శ్రద్ధ చూపాలని తెలిపారు భవిత కేంద్రానికి తీసుకువచ్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. భవిత కేంద్రంలో ఆయా పోస్టు నియామకం పై విద్యార్థులు తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి ఉన్నతాధికారులు పంపించినట్లు తెలిపారు. ఆయా పోస్టు నియామకం పై ప్రెస్ నోట్ విడుదల చేశారు ఈ ప్రెస్ నోట్ లో విద్యార్థి తల్లిదండ్రులతో నిర్వహించిన సమావేశంలో ఆయా పోస్ట్ కోసం నియామకం చేసిన ఆమె పేరు తెలియజేయకపోవడం పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో కొండ వెలగాడ కు చెందిన ఒక ఆమె తన కొడుకును భవిత కేంద్రంలో చదివిస్తూ ఆయా గా పని చేస్తుండేది. అయితే అధికారులు ఆ విద్యార్థిని కొండవెలగాడ స్కూల్లో చేర్పించడం వలన ఆమె కొడుకు భవిత కేంద్రంలో చదవట్లేదని చెప్పి తనని ఆయా పోస్ట్ నుంచి తొలగించి కొత్తవారిని తీసుకోవడం జరిగింది.

ఈ ఆయా కూతురు భవిత కేంద్రంలో చదువు పూర్తయిన తర్వాత కూడా కొంతమంది పేరెంట్స్ ఆయా పోస్టు తమకు కావాలని నెల్లిమర్ల చెందిన విద్యార్థి తల్లిదండ్రులు గ్రీవెన్స్ లో కలెక్టర్ ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదులు వలన భవిత కేంద్రం అధికారులు తక్షణమే తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేశారు..అంతవరకు తల్లిదండ్రుల సమావేశం పెట్టని భవిత కేంద్రంలోఆగమేఘాలపై పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేసి భవిత కేంద్రంలో చదవన్నటువంటి వ్యక్తికి ఆయా పోస్టు కు ఎలా ఎంపిక చేస్తారన్నది గ్రీవెన్స్ లో ఫిర్యాదులు ఇచ్చిన విద్యార్థి తల్లిదండ్రులు వాదన.ఈ విషయంపై అధికారులను పలుమార్లు.సంప్రదించిన ఫలితం లేకపోయిందని. ఫిర్యాదు ఇచ్చిన విద్యార్థి తల్లిదండ్రులు బాధపడిన సందర్భాలు అనేకం. అసలు భవిత కేంద్రంలో ఏం జరుగుతుంది. గతంలో జరిగిన పొరపాట్లు జరగకూడదని పలువురు విద్యార్థి తల్లిదండ్రులు వ్యక్తం చేశారు ఈ సమావేశంలో ఎంఈఓ 2ఈవు..విజయ్ కుమార్, భవిత కేంద్రం ఉపాధ్యాయులులు.బి .అప్పలనాయుడు హాజరయ్యారు.

ఎమ్మెల్యేకు అభినందనలు జోరు

పలాస/ మందస, జూన్ 13, మేజర్న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ భారీ అధిక్యతతో శాసనసభ్యునిగా గెలుపొందిన గౌత శిరీష ఎమ్మెల్యే తొలిసారిగా మర్యాదపూర్వకంగా పోలీస్ శాఖ మరియు నియోజకవర్గంలో గ్రామ పెద్దలు కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు. అనంతరం పోలీస్ శాఖ తో మాట్లాడుతూ నియోజకవర్గంలో నేర నియంత్రణ, నగరంలో ట్రాఫిక్ సమస్యలు తదితర అంశాలపై చర్చించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా పలాస నియోజకవర్గం ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా శాంతిభద్రతల పర్యవేక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు.

విశాఖలో ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయం

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున్ను ఆర్బీఐ జనరల్ మేనేజర్ రాజేశ్ కుమార్ కోరారు. కాగా ప్రతీ రాష్ట్రంలో ఆర్బీఐ కార్యాలయం ఉంటుందని అన్నారు.

ఆస్తులు కాపాడే ప్రభుత్వమిది..!

(మొదటి పేజీ తరువాయి)

కృషి చేస్తామని, కొంత మంది ప్రభుత్వం ఏర్పాటు కాకముందే విమర్శలు ప్రారంభించారని, ప్రమాణస్వీకార కార్యక్రమానికి జగన్మోహన్ రెడ్డికి ఆహ్వానం ఇచ్చినా హాజరుకాలేదని ఎద్దేవా చేశారు రాష్ట్రంలో దాడులు జరుగుతున్నాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న ఆరోపణలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమే గానీ ప్రచార ప్రభుత్వం మాత్రం కాదన్నారు. రుషికొండ భవనాలను ప్రజల అవసరాలు కోసం ఉపయోగిస్తారని, కూటమి ప్రభుత్వం కూల్చే ప్రభుత్వం కాదని, ఆస్తులను కాపాడే ప్రభుత్వమని తెలిపారు. ఉత్తరాంధ్ర లో అసైన్డ్ భూముల కుంభకోణం పై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని, ఉత్తరాంధ్రలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులు పై దృష్టి పెట్టామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పలమలశెట్టి శ్రీనివాస్ రావు, జిల్లా మీడియా కోఆర్డినేటర్ కె గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

సుబ్బారెడ్డితో వైసీపీ నేతల భేటీ

విశాఖపట్నం, జూన్ 13, మేజర్న్యూస్: విశాఖ విచ్చేసిన ఉత్తరాంధ్ర జిల్లాల వైసీపీ కో-ఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డికి పార్టీకి స్థానిక నేతలు గురువారం సాదరంగా స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ వైవీకి ప్రభుత్వ అతిథి గృహంలో పుష్పగుచ్ఛం అందజేశారు. వైవీని కలిసిన వారిలో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఉత్తర వైసీపీ ఇన్చార్జి కేకేరాజు, డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ, మాజీ ఎమ్మెల్యే కన్నబాబురాజు తదితరులున్నారు.

17నుండి శ్రీ విశ్వేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవాలు

విశాఖపట్నం, జూన్ 13, మేజర్న్యూస్: జగదంబ జంక్షన్ సమీపంలోని శ్రీ విశ్వేశ్వరస్వామి వారి దేవస్థానంలో ఈనెల 17 నుండి 23వ తేదీ వరకు శ్రీ విశ్వేశ్వర స్వామి, బాలా త్రిపుర సుందరి అమ్మవారి కల్యాణ మహెూత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ మేనేజర్ అడపా దేవుళ్ళు చెప్పారు.17వ తేదీ ఉదయం మండపారాధన, త్రిశుల పూజ,సాయంత్రం శ్రీ స్వామి వారి కళ్యాణం జరుగుతుందని చెప్పారు.18,19,20తేదీల్లో హెూమాలు తగ్గుతాయని 21న సాయంత్రం 5గంటలకు నాగవల్లి శేష హెూమం,22న హెూమాలు,23 రాత్రి 8.30గంటలకు పుష్పాంజలి సేవ,మధ్యాహ్నం 12.30గంటలకు అన్న సమారాధన ఉంటుందన్నారు.కల్యాణోత్సవాల్లో లలిత,విష్ణు సహస్రనామ పారాయణం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.ఈ ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని దేవుళ్ళు కోరారు.

ఎమ్మెల్యే వంశీకృష్ణని కలిసిన వివేకనంద సంస్థ సభ్యులు

విశాఖపట్నం, జూన్ 13, మేజర్న్యూస్: రైటర్స్ అకాడమీ వ్యవస్థాపకులు రమణమూర్తి ఆధ్వర్యంలో, దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణని గౌరవ ప్రధమంగా వివేకానంద సంస్థ వారు కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంస్థ ద్వారా నిర్వహిస్తున్న నిత్య అన్నదానాలు గురించి, వృద్ధాశ్రమం గురించి, గోషా హాస్పిటల్లో పేషంట్ల సహాయాకులకు భోజనాలు అందించడం మొదలైన సేవ కార్యక్రమాల గురించి రమణ మూర్తి, సంస్థ సభ్యులు వివరించడం జరిగింది. వివేకానంద సంస్థ అధ్యక్షులు అప్పారావు వంశీకృష్ణ గారికి సాలువ వేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ మహిళా సభ్యులు సుజాత, రత్న, ఉమాదేవి, కనకమహాలక్ష్మి మొదలైన వారు పాల్గొన్నారు.

సోలాపురి అమ్మవారికి ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ఎన్ రాజు ప్రత్యేక పూజలు

చోడవరం, జూన్ 13, మేజర్న్యూస్: చోడవరం పట్టణ శివారు గాంధీ గ్రామం ప్రధాన రహదారి వద్ద గల సోలాపురి అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. టిడిపి సీనియర్ నాయకులు డీ.కే శ్రీను, స్థానిక టిడిపి నాయకులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిగా రామ్మోహన్ నాయుడు బాధ్యతలు

(మొదటి పేజీ తరువాయి)

ఉండేలాగా చూస్తామ న్నారు సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో గత పది సంవత్సరాలుగా ఎంపీగా పని చేశానని రామ్మోహన్ నాయుడు గుర్తు చేశారు. సమర్థ నాయకత్వం ఎలా ఉండాలని ఆయన్నుంచి నేర్చుకున్నట్లు వెల్లడించారు.

ఇసుక అక్రమ రవాణాపై కన్నెర్ర

(మొదటి పేజీ తరువాయి)

పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. ప్రకృతి సహజ వనరులను అక్రమార్కులు దోచుకుంటున్నారు. నరసన్నపేట మండల పరిధిలో కంకర త్రవ్వకాలు కూడా పెద్ద ఎత్తున జరుగుతూ రోజుకు వేలాది ట్రాక్టర్లు తరలించబడుతున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో సహజ వనరుల దోపిడీ యదేచ్ఛగా కొనసాగుతుంది. కొండలు గుట్టలు తరిగిపోతూ దోపిడీ జరుగుతూనే ఉంది. రెవెన్యూ, మైన్స్ అధికారులుపట్టించుకోకపోవడంతో మట్టి తవ్వకాలు జోరుగా జరుగుతున్నాయి. సహజ వనరులను కాపాడవలసిన అధికారులు దోపిడీదారులకు సహకరిస్తూ ఎటువంటి చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మెరుగైన వైద్య సేవలు

విశాఖపట్నం, జూన్ 13, మేజర్న్యూస్: స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ప్రతి నెల రెండవ గురువారం, పన్ టౌన్ నందు ఉన్న శ్రీ స్వామి వివేకానంద సంస్థలో ఉచిత బీపీ, షుగర్ వైద్య పరీక్షలు వివేకానంద సంస్థ ఆశ్రమ వాసులకు, చుట్టుపక్కల వారికి నిర్వహించబడును. ఈరోజు డాక్టర్ సూర్యతేజ పర్యవేక్షణలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ సూర్య తేజ మాట్లాడుతూ ప్రతినెలా వైద్య పరీక్షలకు హాజరు కావాలని, సమయానికి మందులు వాడాలని, ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం పనికిరాదని ఆయన సూచించారు. అందరూ కూడా ఈ వైద్య సేవలు వినియోగించుకోవాలని సంస్థ అధ్యక్షులు అప్పారావు కోరారు. ఈ వైద్య శిబిరంలో పుండరీ కాక్షయ్య, నాయుడు, కమల ప్రియ, మౌనిక మొదలైన వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆగస్టులో టెక్నికల్ టీచర్స్ సర్టిఫికేట్ పరీక్షలు

జిల్లా విద్యాశాఖ అధికారిణి వెంకట లక్ష్మమ్మ

అనకాపల్లి, జూన్ 13, మేజర్న్యూస్: టెక్నికల్ టీచర్స్ సర్టిఫికేట్ (టీటీసీ) 42 రోజుల శిక్షణా కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులకు పరీక్షలు ఆగస్టు నెలలో నిర్వహించనున్నారాని జిల్లా విద్యా శాఖ అధికారిణి ఎమ్. వెంకట లక్ష్మమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. టెక్నికల్ టీచర్స్ సర్టిఫికేట్ (లోయర్ గ్రేడ్) పరీక్షలు ఆగష్టు 2024లో నిర్వహించబడునని డైరెక్టర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్, ఆంధ్ర ప్రదేశ్, అమరావతి నుంచి ఉత్తర్వులు అందాయని అన్నారు. కావున అర్హులైన అభ్యర్థులు పరీక్ష రుసుము, పరీక్ష కేంద్రాలకు సంబందించి బీఎస్సి వెబ్సైటు www.bse.ap.gov.in నందు పరిశీలించుకో వలసిన దిగా తెలియజేసారు.

నేడు పేటలో పవర్ కట్

నరసన్నపేట, జూన్ 13, మేజర్న్యూస్: నరసన్నపేట విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలోని పప్పుల వీధి, మార్కెట్ పరిసర ప్రాంతాలు జోగిపేట, మఠం వీధి, బైరాగి వీధి పరిసర ప్రాంతాలలో నేడు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ కోటేశ్వరరావు తెలియజేశారు. విరిగిన పాడైపోయిన విద్యుత్ స్తంభాల మార్పిడి పనులు చేపడుతున్నట్లు అందువల్ల విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడుతుందని వినియోగదారులు సహకరించాలని ఒక ప్రకటనలో తెలియజేశారు.

ప్రైవేట్ పాఠశాలలో అనధికార పుస్తకాలు సీజ్

శ్రీకాకుళం, జూన్ 13, మేజర్న్యూస్: శ్రీకాకుళం జిల్లాలో టెక్కలిలోని "ఇన్ ఫాంట్ జీసస్" స్కూల్లో గురువారం విద్యా శాఖాధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. టెక్కలి డిప్యూటీ డీఈఓ పీ.విలియమ్స్, ఎంఈఓ డీ.తులసీరావు లు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.నిబంధనలకు విరుద్ధంగా 1 నుంచి 10వ తరగతులకు సంబంధించి ప్రైవేట్ పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్, నోటుపుస్తకాలు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు వాటిని పరిశీలించి సీజ్ చేసినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో ఇటువంటి వ్యాపార కార్యకలాపాలు జరుగుతూ ఉన్న విద్యాశాఖ అధికారులు మాత్రం పట్టించుకోకపోవడంతో ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడి నిరాటంకముగా జరుగుతుంది.

ఉపాధి హామీ కార్మికుల వేతనాలు పెంచాలి

-200 రోజులు పని కల్పించాలి
- ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి దొరబాబు డిమాండ్

అనకాపల్లి, జూన్ 13, మేజర్న్యూస్: గ్రామీణ ఉపాధి హామీ కార్మికులకు 200 రోజులు పని దినాలు కల్పించాలని, రోజుకి 600 రూపాయలు వేతనం చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజాన దొరబాబు కేంద్రా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో వూడేరు గ్రామంలో ఉపాధి పనులు శుక్రవారం పరిశీలిస్తూ ఉపాధి కూలీల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ కార్మికులకు పనిముట్లను ప్రభుత్వం అందించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే కుట్రలో భాగంగా బడ్జెట్లో కోతలు విధిస్తుందని, దీనివల్ల ఉపాధి కార్మిక చట్టానికి అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ చట్టం పటిష్టంగా అమలు చేయడానికి కావలసిన నిధులను కేంద్ర ప్రభుత్వం పెంచాలని ఏఐటియుసి డిమాండ్ చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు నారాలశెట్టి సత్యనారాయణ, ఉపాధి కార్మికులు సాయి కుమారి, వెంకటాలక్ష్మి, భవాని, గౌరీ, గౌరీదేవి, శివ లక్ష్మి, వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి నిధులుతో ప్లాంటేషన్ వేగవంతం చేయాలి

: ఎంపిడిఓ రవికుమార్

బొబ్బిలి, జూన్ 13, మేజర్‌న్యూస్: ఉపాధి నిధులు తో ప్లాంటేషన్ పనులు వేగవంతం చేయాలని ఎంపిడిఓ పి. రవికుమార్ తెలిపారు.ఈ మేరకు గురువారం బొబ్బిలి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హార్టికల్చర్ ప్లాంటేషన్, ఏవెన్యూ ప్లాంటేషన్ మరియు బ్లాక్ ప్లాంటేషన్ ఇచ్చిన టార్గెట్ మేరకు వేయించవలెనని సూచనలు జారీ చేయడం అయినది. అదేవిధంగా వర్షాభావ పరిస్థితులు అనుగుణంగా పనులు కూడా ఎక్కువగా చేయించవలసిందిగా పలు సూచనలు చేశారు. సదరు మీటింగు ఏపీఓ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మంత్రులకు శ్రీ విద్యా సర్వమంగళ దేవి ఆశీస్సులు

ప్రముఖ నాడీ జ్యోతిష్యులు మురపాక కాళిదాసు శర్మ

పార్వతీపురం, జూన్ 13, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్లో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కింజరాపు అచ్చం నాయుడు, మరో మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి లకు పార్వతీపురం లో వెలసిన శ్రీ విద్యా సర్వ మంగళ దేవి పీఠం నుండి ఆశీస్సులు అందించినట్లు పీఠాధిపతి ప్రముఖ నాడీ జ్యోతిష్యులు మురపాక కాళిదాసు శర్మ తెలిపారు. బుధవారం ప్రమాణ స్వీకారానికి ముందుగా అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిపి అమ్మవారి ప్రసాదాన్ని తీసుకొని ఆయా మంత్రులకు అందజేసినట్లు అలాగే తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని కూడా ఇచ్చినట్లు కాళిదాసు శర్మ తెలిపారు. అమ్మ వారి ఆశీస్సులు మంత్రులకు ఎల్లవేళలా ఉండి వారి పాలనలో పారదర్శకత చోటుచేసుకుని అన్ని వర్గాలకు సమన్యాయం చేసే విధంగా బుద్ధి ప్రసాదించే పూజ ప్రత్యేక పూజలను చేపట్టినట్లు ఈ సందర్భంగా కాళిదాసు శర్మ తెలిపారు.

23న మెగా జాబ్ మేళా

చుక్క భాస్కరరావు వెల్లడి

పార్వతీపురం, జూన్ 13, మేజర్‌న్యూస్: ఈనెల 23వ తేదీన వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో మెగా జాబ్ మేళా చేపడుతున్నట్లు ఆ శాఖ గౌరవ ప్రతినిధి చుక్క భాస్కరరావు తెలిపారు. ఆమెరకు గురువారం ఉదయం మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీశ్వరరావు, సంఘం అధ్యక్షులు చెల్లారపు రమేష్ నాయుడు, ఉపాధ్యక్షులు చొక్కా వెంకటరమణ తో కలిసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమెజాన్ సంస్థలు ఉద్యోగాల కోసం కె ఎల్ గ్రూపు కన్సల్టెన్సీ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పట్టణంలోని భాస్కర్ జూనియర్ కళాశాల ఆవరణలో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని 10 తరగతి నుండి డిగ్రీ వరకు పాసైన నిరుద్యోగ యువత హాజరై ఉత్తమ అవకాశాలను అందుకోవాలని భాస్కర్ విద్యాసంస్థల అధినేత చుక్క భాస్కరరావు ఈ మేరకు కోరారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం నాయకులు కొల్లి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ కమిషనర్‌న కలిసిన స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్

శ్రీకాకుళం టౌన్, జూన్ 13, మేజర్‌న్యూస్: శాసనసభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్ అభివృద్ధిపై, సమస్యల పరిష్కారంపై దృష్టి సారించారు. ఎన్నికల ముందు ప్రజలకు ఐసీసీగిన వాగ్దానాలు నెరవేర్చేదిశగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రమాణ స్వీకారం అనంతరం జిల్లా కేంద్రానికి చేరుకున్న అయన జిల్లా ఉన్నతాధికారులను గురువారం మర్యాద పూర్వకంగా కలిసారు. నియోజకవర్గ కేంద్రమైన శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్ తమీమ్ అన్సారీయాను కలసి నగరాభివృద్ధిపై చర్చించారు. తొలుత ఆయనకు కమిషనర్ పుష్పగుచ్చం అందజేసి ఎమ్మెల్యే గా అత్యధిక మెజారిటీతో విజయం సాధించినందుకు అభినందనలు తెలిపారు. నగరంలో సమస్యల పరిష్కారానికి, నగరాభివృద్ధికి ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు అనుగుణంగా సహకరించాలని ఈ సందర్భంగా కమిషనరను గొండు శంకర్ కోరారు.

మంత్రి అచ్చన్నను కలిసిన ఎమ్మెల్యే రమణమూర్తి

నరసన్నపేట, జూన్ 13, మేజర్‌న్యూస్: నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చన్నాయుడును మంగళగిరి లో అతని నివాసం వద్ద జిల్లాపార్టీ అధ్యక్షుడు కలమట వెంకటరమణతో కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. నరసన్నపేట నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. రమణ మూర్తి తో పాటు సారవకోట ఎంపీపీ చిన్నాల.కూర్మినాయుడు, జలుమూరు జడ్పీటీసి ప్రతినిధి మెండ రాంబాబు, పోలాకి మాజీ ఎంపీపీ తమ్మినేని భూషణరావు చిన్నయ్య మాష్టర్ మెండ దాస్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

కెవిఆర్‌పై క్రిమినల్ కేసు పెట్టాలి

: సీఐటీయు నాయకులు

బొబ్బిలి, జూన్ 13, మేజర్‌న్యూస్: జ్యూట్ కార్మికుల పిఎఫ్ బకాయిలు చెల్లించకుండా మోసం చేసిన శ్రీలక్ష్మి శ్రీనివాస జ్యూట్ మిల్లు ఎండి కెవిఆర్ పై క్రిమినల్ కేసు పెట్టాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకరరావు, జిల్లా నాయకులు ఎస్.గోపాలం డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జ్యూట్ కార్మికులకు బకాయిలు చెల్లించేందుకు 2019 డిసెంబర్ లో అప్పటి ఎమ్మెల్యే శంబంగి సమక్షంలో 2020 ఫిబ్రవరి నాటికి పూర్తిగా బకాయిలు చెల్లిస్తామని ఒప్పందం జరిగినప్పటికీ నేటికి చెల్లించలేదన్నారు. కార్మికులకు పిఎఫ్ బకాయిలు చెల్లించకపోవడంతో 50ఏళ్లు దాటిన కార్మికులకు పెన్షన్లు రావడం లేదన్నారు. జ్యూట్ మిల్లులో పని చేసిన కార్మికులు రోడ్డును పడిన గత పాలకులు పట్టించుకోలేదన్నారు. అనేక మంది కార్మికులు అనారోగ్యంతో మంచాన పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. జ్యూట్ మిల్లు స్థలాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అమ్మేసిన యాజమాన్యం కార్మికులకు పిఎఫ్ బకాయిలు చెల్లించకపోవడం దుర్మార్గమన్నారు. కార్మికులను మోసం చేసిన కెవిఆర్ పై క్రిమినల్ కేసు పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల పోరాటానికి సిఐటియు మద్దతు ఇస్తుందన్నారు. నూతన ఎమ్మెల్యే బేబినాయన కలుగజేసుకుని జ్యూట్ కార్మికుల సమస్యను పరిష్కరించాలని కోరారు.

పశువుల్లో ముద్ద చర్మవ్యాధుల పరిశీలన

పశుసంవర్ధక శాఖ ఏడి శ్రీనివాసరావు

పార్వతీపురం, జూన్ 13, మేజర్‌న్యూస్: పశువుల్లో ముద్ద చర్మవ్యాధుల ఉన్నది లేనిది ఒకవేళ ఉన్నచో నివారణ చర్యలు నిమిత్తం సంబంధిత రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టినట్లు పశుసంవర్ధక శాఖ ఏడి బి శ్రీనివాసరావు తెలిపారు. గురువారం వ్యవసాయ మార్కెట్ క్షేత్రంలో పశువులను సంబంధిత వైద్యాధికారులు బి చక్రధర్ రావు, ఎం సత్యనారాయణ తో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఇటీవల జరిపిన సమీక్ష సమావేశంలో ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. గతంలో ఒడిస్సా ప్రాంత పశువులకు ముద్ద చర్మవ్యాధులు సోకి మృత్యువాత పడిన ఘటనలు చోటు చేసుకున్న తర్మిల వారపు సంతల్లో సమీప ఒడిస్సా ప్రాంతం నుండి పశువులు వచ్చి ఆంధ్ర ప్రాంతంలో కలుస్తున్న నేపథ్యంలో చర్మ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతున్నట్లు అందులో భాగంగానే పశువులను పరిశీలించినట్లు తెలిపారు అయితే గురువారం నాటి పరిశీలనలో చర్మవ్యాధుల పరిస్థితి కానరాలేదని ఒకవేళ చోటు చేసుకుంటే తీసుకోవలసిన జాగ్రత్త చర్యలపై రైతులకు అవగాహన కల్పించామన్నారు. రైతులు పశువుల పట్ల వాటికి సోకుతున్న చర్మవ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు పశువుల శుద్ధి కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో పశువుల రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా పారిశుధ్య పనులు ముమ్మరం

జిల్లా పంచాయతీ అధికారి బలివాడ

పార్వతీపురం, జూన్ 13, మేజర్‌న్యూస్: రానున్న వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు అనారోగ్యం పాలు కాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పారిశుధ్య పనులను స్పెషల్ డ్రైవ్ పేరుతో చేపడుతున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ తెలిపారు. ఈ మధ్యకాలంలో పలు తపాలుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అన్ని పంచాయతీ గ్రామాలతో పాటు మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపడుతున్నట్లు అందులో భాగంగా గురువారం పెద్ద ఎత్తున 15 మండలాల పరిధిలోని పంచాయతీ గ్రామాల్లో పారిశుధ్య పనులను నిర్వహించినట్లు పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయి. ముఖ్యంగా గ్రామాల్లోని కాలువల్లో పూడికతీత దోమల లార్వా నివారణ పిచికారి పనులు, ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగింపు, బావులు కొళాయిలు బోర్ల వద్ద పేరుకుపోయిన మురుగునీరును తొలగింపు చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టినట్లు కనిపిస్తుంది. దోమల నివారణలో భాగంగా ఆయిల్ బాలు, ఇతర కేతక నాశన పదార్థాలను ఉపయోగించడం, తాగునీటి సరఫరా పైపుల పరిస్థితి తనిఖీలు అలాగే తాగునీరు కలుషితం కాకుండా చర్యలు బ్లీచింగ్ తుప్పలు తొలగించడం ప్రజా ఆరోగ్య ఆవశ్యకత దృష్ట్యా పలు కార్యక్రమాలు చేపట్టారు. ముఖ్యంగా వర్షాల నేపథ్యంలో గ్రామాల్లో ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా

ఉంచుకుంటూ దోమల వ్యాప్తిని నివారించడంతోపాటు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు పాటించాలని కాచి చల్లార్చిన నీటిని తాగాలని తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించడం కనిపించింది. కార్యక్రమంలో మున్సిపల్ పంచాయతీ పరిధిలోని పారిశుధ్య సిబ్బంది మలేరియా గ్రామాల్లోని వైద్య సిబ్బంది ఆశాలు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నారు.

సార్వత్రిక ఎన్నికల్లో ఎన్. సి.సి. విద్యార్థుల సేవలు అభినందనీయం

విజయనగరం వన్ టౌన్ సిఐ బి.వెంకటరావు

విజయనగరం క్రైమ్, జూన్ 13, మేజర్‌న్యూస్: విజయనగరం పట్టణంలో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల విధుల్లో సేవలందించిన ఎన్. సి.సి. విద్యార్థులను వన్ టౌన్ సిఐ బి.వెంకటరావు జులై 13న అభినందించి, వారి సేవలను కొనియాడి, ప్రశంసా పత్రాలను అందజేశారు. వన్ టౌన్ పోలీసు స్టేషనులో ఎన్. సి.సి.విద్యార్థులతో సిఐ బి.వెంకటరావు సమావేశమై, సార్వత్రిక ఎన్నికల్లో పోలింగు బూతుల వద్ద సేవలందించి, పోలీసులకు సహాయంగా విధులు నిర్వహించి, ఎన్నికలను ప్రశాంతయుతంగా నిర్వహించుటలో సహాయపడినం దుకు కృతజ్ఞతలు తెలిపారు. విధుల నిర్వహణలో పోలీసులతో సమానంగా అంకితభావం, క్రమశిక్షణతో ఎన్నికల విధులు నిర్వహించారన్నారు. ఇదే రకమైన స్ఫూర్తి, క్రమశిక్షణను భవిష్యత్తులో కూడా కొనసాగించాలని ఎన్. సి.సి విద్యార్థులను సిఐ కోరారు. ఇలా క్రమశిక్షణతో వ్యవహరించడం వలన తప్పనిసరిగా మీరు కోరుకున్న రంగంలో ఉన్నత స్థానానికి ఎదుగుతారనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. అంతేకాకుండా, ఈ సమాజంలో భాధ్యత కలిగిన పౌరునిగా నిలుస్తారని, తద్వారా సమాజంలోని ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. ఎన్నికల విధులు సమర్ధవంతంగా నిర్వహించిన ఎన్. సి.సి. విద్యార్థులను సిఐ బి.వెంకటరావు పేరుపేరునా అభినందించి, ప్రశంసా పత్రాలను ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ బి.వెంకటరావు, ట్రైనర్ కళ్యాణ్ చక్రవర్తి, వన్ టౌన్ ఎస్సై లు జే.తారకేశ్వరరావు, ఎ.నరేష్, హరిబాబు నాయుడు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్యాన్సర్ కంటి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

-ఐఆర్‌డిఎస్ సమస్త

సాలూరు, జూన్ 13, మేజర్‌న్యూస్: సాలూరు పట్టణంలో ఐ ఆర్ డి ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ చిక్కాల చిన్నమ్మలు ఆధ్వర్యంలో గురువారం ఉదయం క్యాన్సర్ కంటి వ్యాధిగ్రస్తులకు ఉచితంగా వైద్య సేవలు అందజేశారు అనంతరం డైరెక్టర్ చిన్నమ్మలు విలేకరులతో మాట్లాడుతూ పేద ప్రజలకు కంటిచూపు నిమిత్తం సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు శుక్రవారం ఉదయం పాచిపెంట మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు ఈ అవకాశాన్ని మండల ప్రజలు అంతమంది ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు రోగులకు ఉచితముగా భోజన సదుపాయము ప్రయాణ ఖర్చులు సమస్త భరిస్తుందని తెలిపారు ఈ అవకాశాన్ని పేద ప్రజలు అంతమంది వినియోగించుకోవాలని కోరారు రేషన్ కార్డు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు పట్టుకుని వస్తే ఉచితంగా ఆపరేషన్ చేస్తామని తెలిపారు ఐ ఆర్ డి ఎస్ సమస్త ఆధ్వర్యంలో నవజీవన ట్రస్ట్ ఆఫీసులో తోట వీధి సాలూరు బ్రాంచ్ కార్యాలయంలో గురువారం ఉదయం ఉచిత కంటి వైద్య శిబిరము మరియు క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు తనిఖీలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగిందని మహాత్మా గాంధీ రీసెర్చ్ క్యాన్సర్ ఆసుపత్రి కోఆర్డినేటర్ స్వాతి ఆధ్వర్యంలో కంటి ఆపరేషన్లు నిర్వహించారు రోగులకు ఉచితముగా భోజన సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని సాతి తెలిపారు ఈ అవకాశాన్ని అంతమంది వినియోగించుకోవాలని కోరారు.

ఏఎంసి వైస్ చైర్మన్ పదవికి శంకర్రావు రాజీనామా

పార్వతీపురం, జూన్ 13, మేజర్‌న్యూస్: పార్వతీపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవికి వానపల్లి శంకర్రావు గురువారం రాజీనామా చేశారు. ఆ మేరకు తన రాజీనామా పత్రాన్ని ఏఎంసీ కార్యదర్శి కార్యాలయంలో అందజేశారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోవడంతో పాటు పార్వతీపురం నియోజకవర్గం ఎమ్మెల్యే జోగారావు కూడా ఓటమి పాలు కావడంతో నైతిక బాధ్యత వహిస్తూ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

ఎమ్మెల్యే గొండుకు కలెక్టర్ అభినందనలు

శ్రీకాకుళం టౌన్, జూన్ 13, మేజర్‌న్యూస్: ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారీ మెజారిటీతో శ్రీకాకుళ శాసనసభ్యునిగా ఎన్నికైన గొండు శంకర్ కు జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ మనజీర్ జిలాని సమూన్ అభినందనలు తెలిపారు. గురువారం ఉదయం కలెక్టర్ ను ఎమ్మెల్యే గొండు శంకర్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్ ఆయనకు పుష్పగుచ్చం అందజేసి దుస్సాలువతో సత్కరించారు. అనంతరం నియోజకవర్గ సమస్యలు, అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్ ను శంకర్ కోరారు.

మన అంగన్వాడీ పిలుస్తుంది

శ్రీకాకుళం టౌన్, జూన్ 13, మేజర్‌న్యూస్: మన అంగన్వాడి పిలుస్తోంది కార్యక్రమం భాగముగా పెసల వీధి మరియు శ్రీశయన వీధిల సర్వే పరిధి లో 3 సంవత్సరాలు దాటిన పిల్లలకు ప్రీ స్కూల్ లో చేరుటకు తల్లిదండ్రుల దగ్గరకు వెళ్లి అవగాహన చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో సూపర్వైజర్ ఉమా, అంగన్వాడి టీచర్స్ రాజేశ్వరి, శ్రీదేవి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

బొబ్బిలి, జూన్ 13, మేజర్‌న్యూస్: బొబ్బిలి డివిజన్ పరిధిలో 132/33 కెవి సబ్ స్టేషను నుండి వచ్చే 33 కెవి బలిజిపేట ఫీడర్ నందు మధ్యలో స్తంభాలు వేసి వదులుగా ఉన్న లైన్ పటిష్ఠపరచుటకు రేపు అనగా శుక్రవారం 14-06-2024 తేదిన ఉదయం 8.30 గంటల నుండి మధ్యాహ్నం 2.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని ఎంపి ఆవాలు అనంతరావు తెలిపారు. అందు వలన 33 కెవి బలిజిపేట, పిరిడి, వంతరాం, నెమలాం, పినపెంకి సబ్ స్టేషను లకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగును. మరియు బొబ్బిలి పట్టణ పరిధి లో పూల్ బాగ్ ఏరియా, మహారాణిపేట ప్రాంతంలో విద్యుత్ అంతరాయం ఉం టుంది. ఇతర ప్రాంతాల నుండి అవకాశం ఉన్న ఏరియాలకు విద్యుత్ సరఫరా ఇవ్వబడును. అందుకు విద్యుత్ సరఫరా ఆగిన ప్రాంతంలోని వినియోగదారులు అందరూ సహకరించవలసినదిగా ఎంపి కోరారు.

ఎంసెట్-2024 ఫలితాలలో కాకినాడ శ్రీ ఆదిత్య జూనియర్

కళాశాల విద్యార్థుల ర్యాంకుల ప్రభంజనం

శ్రీకాకుళం టౌన్, జూన్ 13, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రకటించిన అగ్రికల్చర్, ఇంజనీరింగ్ ఫలితాల్లో శ్రీకాకుళంలో ఉన్న కాకినాడ శ్రీ ఆదిత్య జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ఇంజనీరింగ్ విభాగంలో బమ్మిడిపాటి స్వర్ణ శ్రీ స్టేట్ ర్యాంకు 459, మాత ప్రవళిక స్టేట్ ర్యాంకు 1347, పెద్దిన శరణ్య స్టేట్ ర్యాంకు 1457, ర్యాంకులతో జిల్లాలోని ప్రథమ స్థానంలో నిలిచారని కళాశాల సెక్రటరీ దీపక్ తెలిపారు. వీరితో పాటుగా సుమారుగా 26 మంది విద్యార్థుల వరకు పదివేల లో ర్యాంకులు అగ్రికల్చర్ విభాగంలో చదువుకున్న టేకి భూమిక స్టేట్ ర్యాంకు 4870 అత్యుత్తమ ప్రదర్శన చేశారని సెక్రెటరీ తెలిపారు. వీరితోపాటు అంపోలు దీవెన ర్యాంకు 6308, అంగూర్ దీక్ష దత్త ర్యాంకు 7500, ర్యాంకులు సాధించారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులకు కళాశాల డైరెక్టర్ చక్రవర్తి అభినందనలు తెలిపారు ఈ విజయానికి కారకులైన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపక సిబ్బందికి కళాశాల ప్రిన్సిపల్ ఢిల్లీ శ్వరరావు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

డీఎస్సీపై మొదటి సంతకం పెట్టడం పట్ల నిరుద్యోగులు హర్షం వ్యక్తం

జనసేన నాయకుడు గరికిన వెంకట్

ఆరిలోవ, జూన్ 13, మేజర్‌న్యూస్: డీఎస్సీ పై మొదటి సంతకం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెట్టడంపై నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేసినట్లు జనసేన నాయకుడు గరికినవెంకట్ అన్నారు. ఎన్ డి ఏ కూటమి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు పదవి బాధ్యతలు చేపట్టిన వెంటనే నిరుద్యోగుల సమస్యలు అర్థం చేసుకుని మెగా డీఎస్సీ పై మొదటి సంతకం పెట్టడం పట్ల నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యలు అర్థం చేసుకున్న మొట్టమొదటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాత్రమే అని కొనియాడారు. రాష్ట్ర మంత్రివర్గంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కూడా తమ వంతు బాధ్యతగా నిరుద్యోగ సమస్యలపై గతంలో అనేక వేదికపై ప్రసంగాలు చేశారు. రానున్న రోజుల్లో నిరుద్యోగులకు మేలు జరిగే విధంగా నూతన ప్రభుత్వ విధానాలు ఉండబోతున్నాయని అన్ని శాఖల్లో కూడా ఉండే ఖాళీలను భర్తీ చేయడానికి చర్యలు చేపడతారని తెలియజేశారు.

ఉక్కులో గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలి

ఐఎన్టియూసి యూనియన్ డిమాండ్

విశాఖపట్నం, జూన్ 13, మేజర్‌న్యూస్: విశాఖ ఉక్కులో గుర్తింపు సంఘంగా బాధ్యతలు తీసుకున్న యూనియన్ గుర్తింపు జూన్ 9వ తేదీతో ముగియడంతో గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలని ఇంటక్ అధ్యక్షులు నీరుకొండ రామచంద్రరావు కోరారు. గత గుర్తింపు ఎన్నికల్లో ఎన్నో హామీలు ఇచ్చి గెలిచిన ఏఐటియూసి మానిపెస్టోలో ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చకపోగా ,కార్మికులకు వున్న ఎన్నో బెనిఫిట్స్‌ను తీసేసారన్నారు.దీనికి తోడు బార్స్ ను ఇప్లిమెంట్ చేసి కార్మికులకు కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా ఎన్నో ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కర్మాగారం నష్టాల్లోకి నెట్టడానికి యాజమాన్యం కు సహకరించి కార్మికలను మోసం చేసారని అన్నారు. కావున గుర్తింపు కాలం ముగియడంతో యాజమాన్యం చొరవ తీసుకొని స్టీల్ ప్లాంట్‌లో గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలని ఇంటక్ యూనియన్ డిమాండ్ చేస్తున్నట్లు ఇంటక్ అధ్యక్షులు రామచంద్రరావు తెలియజేసారు.

యోగా తరగతులు ప్రారంభం

ఆరిలోవ, జూన్ 13, మేజర్‌న్యూస్: జీవీఎంసీ 12 వ వార్డు, చినగదిలి శ్రీనార్త్ షిరిడి సాయిబాబా ఆలయంలో ఉచిత యోగ శిక్షణ శిబిరాన్ని ఆలయ కమిటీ చీఫ్ సెక్రెటరి ఆర్. ఆంజనేయ పాత్రో జ్యోతి ప్రజ్వలించి ప్రారంభించారు. సంఘ సేవకుడు, యోగా గురువు బుడ్డిగ సత్యనారాయణ మూర్తి పర్యవేక్షణలో జరుగు ఈ శిబిరం ఈనెల 21వ తేదీ వరకు కొనసాగుతుందని ఆలయ కమిటీ ఛైర్మేన్ వానపల్లి అప్పారావు తెలిపారు.ఈ శిబిరం ప్రారంభోత్సవం సందర్భంగా యోగ ఆసనాలు యొక్క విశిష్టతను సత్యనారాయణ వివరించారు. యోగా దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 21వ తేదీ ముగింపు ఉత్సవం వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. యోగా గురువులు అనంత లక్ష్మి,ఆలయ కమిటీ సభ్యులు మంగరాజు, రాము పాల్గొన్నారు.

సంవత్సరం సంబందించి విద్యా ప్రణాళిక

కార్యాచరణ సిద్ధం చేసుకోవాలి

పద్మనాభం, జూన్ 13, మేజర్‌న్యూస్: భీమిలి నియోజకవర్గంలో ఉన్న కె.జి.బి.వి.పాఠశాలలో సంవత్సరం సంబందించి విద్యా ప్రణాళిక కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని ఉపాధ్యాయలను ఎస్.ఎస్.ఎ.పి.ఒ.బి.సత్యనారాయణ ఆదేశించారు. గురువారం పద్మనాభం కె.జి.బి.వి.పాఠశాలలో భీమిలి, ఆనందపురం కె.జి.బి.వి.పాఠశాల ఉపాధ్యాయులు, ఆఫీసు సిబ్బందితో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణాళిక ప్రకారం విద్యను పిల్లలకు భోధిస్తే ఈ సంవత్సరం పది, ఇంటర్ లో జిల్లాలో ప్రధమ స్థానంలో నిలుస్తారని ఆయన అన్నారు. ప్రతి సబ్జెక్టులో ఏబై ప్రశ్నలతో కూడిన ఒక వీడియోలను తయారు చేయాలని ఆయన సూచించారు. గత పది పరీక్షలలో వంద శాతం ఫలితాలను సాధించినందుకు మూడు పాఠశాలల ఉపాధ్యాయులను అభినందించి మెమోంటోలు, బహుమతులను ఆయన అందజేసారు. ఈ కార్యక్రమంలో జి.సి.డి.ఒ. కలేషా బేగం, డి.సి.ఇ.బి.కార్యదర్శి కృష్ణకుమార్ పాల్గొన్నారు.

అమ్మవారి సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు

కె. కోటపాడు, జూన్ 13, మేజర్‌న్యూస్: ఈ మండలం చౌడువాడలో ఐదు సంవత్సరాలకు ఓసారి జరుగుతున్న మరిడిమాంబ, బంగారమ్మ ఉత్సవాల్లో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తెలుగుదేశం నాయకులు పైలా ప్రసాదరావులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెంది ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవార్లను ప్రార్థించినట్లు బండారు తెలిపారు. అంతకుముందు గుల్లేపల్లి, పాచిలవానిపాలెం, మల్లం పాలెం గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు. మహిళలు పసుపు కుంకుమలు సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాడి ఎరుకనాయుడు, మొల్లి గోవింద, మాజీ వార్డు సభ్యుడు పెంటకోట గణేష్, వారాధి మాలి బాబు, తనకల అప్పలనాయుడు టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు, రొంగళి మహేష్, ఏ కోడూరు, సింగన్న దొరపాలెం, గుండుపాలెం సర్పంచులు బొడ్డు అక్కునాయుడు వెలగల పైడునాయుడు బండారు లక్ష్మణరావు, పూడి నారాయణమూర్తి తదితర అనేక మంది నాయకులు పాల్గొన్నారు.

10వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు

ఆరిలోవ, జూన్ 13, మేజర్‌న్యూస్: జీవీఎంసీ, 10 వ వార్డు, రవీంద్ర నగర్ ప్రాంతంలో రోడ్లు, కాలువలకు విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు సోమవారం ముఖ్యఅతిథిగా పాల్గొని స్థానిక కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ తో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పదో వార్డు టిడిపి కార్పొరేటర్ కావడంతో ఆ ప్రాంతాన్ని అభివృద్ధికి నోచుకోకుండా చేశారని అన్నారు. ఇకనుంచి ప్రతి వార్డు అభివృద్ధి దిశలో ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి వార్డు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, 11, 12 వ వార్డుల ఇన్చార్జ్ లు ఒమ్మి అప్పలరాజు, రాగతి అచ్యుతరావు, సీనియర్ నాయకులు ముది అప్పారావు, గాడి సత్యం , కొండమ్మ, జోన్ – 2 జోనల్ కమిషనర్ శైలజ వల్లి, జీవీఎంసీ ఏఈ వెంకట్రావు, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, జీవీఎంసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలి

నర్సీపట్నం అర్బన్, జూన్ 13, మేజర్‌న్యూస్: నర్సీపట్నం పురపాలక సంఘంలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూ జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గని శెట్టి ఏసుదాస్ కోరారు. తమ సమస్యలను పరిష్కారం చేయాలని ఏసుదాసు ఆధ్వర్యంలో నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ పి. రవి బాబుకి, సానిటరీ ఇన్స్పెక్టర్ చిట్టి బాబుకి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కనీస వేతనాలు పెంచాలని మున్సిపాలిటీ జనాభా ప్రకారంగా సిబ్బందిని పెంచాలని పెంచే సిబ్బంది కూడా గతంలో ఇవ్వనటువంటి బలిఘట్టం. బొడ్డుపల్లి తదితర ప్రాంతాల కార్మికుల పిల్లలకి అవకాశం కల్పించాలని ఇతర పెండింగ్ లో ఉన్న పనులను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం ఇవ్వటం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు వేమగిరి రాజు వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్ కుమార్ కార్యదర్శి కె రవి క్యాషియర్ పి అక్కునాయుడు జిల్లా నాయకులు ఎం రమణ నియోజకవర్గ కార్మిక నాయకులు పాలపర్తి తాతబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

కామాక్షి అమ్మవారి దేవాలయం పంచమ వార్షికోత్సవము

విజయనగరం టౌన్, జూన్ 13, మేజర్‌న్యూస్: జ్యేష్ఠ శుద్ధ సప్తమి సందర్భంగా గురువారం బొందాడ వీధిలో వేంచేసియున్న మహాగణపతి శ్రీ కామాక్షి సమేత ఏకాంబరేశ్వర స్వామి వారి దేవాలయ పంచమ వార్షికోత్సవ ఉత్సవములు ఘనంగా నిర్వహించారు ఆలయ పాలకమండలి అధ్యక్షుడు అప్పలబత్తుల సోమరాజు పర్యవేక్షణలో ఉదయం 6.00 గంటల నుండి పంచామృత అభిషేకములు, అలంకరణ, కలశస్థాపన, అర్చన, భూపుర శ్రీ చక్ర అలంకరణ, దేవి దేవతా మూర్తుల హవణం 9.00గంటలకు మూలమూర్తులకు ప్రత్యేక వస్త్ర ఆభరణ అలంకరణ, 10.00 గంటలకు సువాసినిలతో శ్రీచక్ర సహస్రకుంకుమార్చన, లలితాపారాయణము హరే శ్రీనివాస్ బృందం వారిచే సాయంత్రం కోలాట కార్యక్రమము కన్నుల పండువగా జరిగాయి.సాయంత్రం 6.00 గంటలకు శ్రీశ్రీశ్రీ కామాక్షి దేవి ఏకాంబరేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ లక్కోజు ఓంకార్ ఆచార్య సిద్ధాంతి ఆధ్వర్యంలో వేదమంత్రాల సాక్షిగా జరిపించారు. ఆలయవార్షికోత్సవము సందర్భంగా అమ్మవారికి 108 చీరలతో అలంకరణ చేశారు. ఈ కార్యక్రమములో ఆలయ పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.గౌరవ అధ్యక్షులు లోకనాథ గణపతి, ఉపాధ్యక్షుడు కాకినాడ శశిభూషణరావు, అలమండ పాపయ్య శాస్త్రి, మందరపు వరహాచారి, పురోహితులు మణికంఠ శాస్త్రి, ఆలయ అర్చకులు, గంగాధారాచారి, వెంకటరమణచారి తదితరులు పాల్గొన్నారు.

సంగివలసలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు

ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా సంబరాలు

తగరపువలస, జూన్ 13, మేజర్‌న్యూస్: నారా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రి గా ప్రమాణం చేసిన సందర్భంగా గురువారం సాయంత్రం 7 గం. లకు సంగివలస అల్లూరి సీతారామరాజు కాలనీ రామాలయం వద్ద టీడీపీ శ్రేణులు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి టపాసులు కాల్చారు. ఈ కార్యక్రమం లో యూనిట్ ఇన్చార్జ్ చోడిపిల్లి సాయి జై శంకర్, బూత్ కన్వీనర్ బసవ రాజేశ్వరి, కోల అప్పారావు, కోల గోపి, ఊళ్ళ దుర్గారావు, జోగ సన్యాసిరావు, శీరం రాంబాబు, ఒమ్మి పైడిరాజు, సర్వసిద్ధి నానాజీ, కిల్లి కుమార్, మద్ది వరహాల రెడ్డి, చెన్నా అప్పలరాజు,చెన్నా పార్వతి, అక్రమాని దుర్గ, గులిమి సుశీల, బసవ ప్రతాప్ కామేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొని చంద్రబాబు, టీడీపీ కి మద్దతుగా నినాదాలు చేసారు.

అన్న ఆర్థుల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్ త్వరలోనే ప్రారంభం

తగరపువలస, జూన్ 13, మేజర్‌న్యూస్: జీవీఎంసీ ఫస్ట్ డివిజన్ తగరపువలస పెట్రోల్ బంక్ సమీపంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అన్నా క్యాంటీన్ ప్రారంభించడం జరిగింది. తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అన్నా క్యాంటీన్ నిర్వీయం చేసింది మొన్న జరిగిన సార్వత ఎన్నికల్లో ప్రచార కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు మేము అధికారంలోకి వచ్చిన తర్వాత అన్న క్యాంటీన్ పున ప్రారంభిస్తామని హామీ ఇవ్వడం జరిగింది దానికి అనుగుణంగా తగరపువలస లో ఉన్న అన్న క్యాంటీన్ పనులు జీవీఎంసీ సిబ్బంది సర వేగంగా రిపేర్లు చేస్తున్నారు. జీవీఎంసీ ఫస్ట్ డివిజన్ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు, భీమునిపట్నం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కొప్పల ప్రభావతి రమేష్ ఆధ్వర్యంలో అన్న కాంటీన్ పనులు పరిశీలించడం జరిగింది పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అన్న ఎన్టీ రామారావుకి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు అన్న క్యాంటీన్ సృష్టికర్త చంద్రబాబునాయుడుకి పాలాభిషేకం చేయడం జరిగింది. అన్న క్యాంటీన్ త్వరలో ప్రారంభమవుతుందని తెలుసుకున్న కార్మిక కర్షకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దేవుళ్ళు, చిలక నర్సింగరావు, జీవీఎంసీ ఫస్ట్ డివిజన్ ఉపాధ్యక్షులు దొంతల పైడ్రాజు,సీనియర్ నాయకులు నరవరామారావు, సరగడ నర్సింగ్ రావు, ఎర్నింటి వెంకటరమణ, కొప్పల కృష్ణ యూత్ అధ్యక్షుడు, తగరపువలస గ్రామ పెద్దలు తమ్మిన సూరి రాములు, గరే సదానంద యూత్ ప్రధాన కార్యదర్శి దండి వెంకటేష్, జిల్లా పార్లమెంటరీ యూత్ సెక్రెటరీ పిల్ల రాజేష్, సోషల్ మీడియా కన్వీనర్ పందిరి నాని బాబు యువ నాయకులు చోడు వినోద్ పిల్ల సాయి సునీల్ జన బిజెపి సీనియర్ నాయకులు పంపాన శ్రీధర్, రాము తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అయ్యన్నకు అరుదైన అవకాశం

శాసనసభ స్పీకర్‌గా ఎంపిక

నర్సీపట్నం అర్బన్, జూన్ 13, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకుడిగా పేరుపొందిన నర్సీపట్నం శాసనసభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడుకు స్పీకర్‌గా అరుదైన అవకాశం లభించింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్యాబినెట్లో మంత్రి పదవి దక్కక పోవడంతో నర్సీపట్నం నియోజకవర్గ అభిమానులు కార్యకర్తలు నిరుత్సాహపడ్డారు. అయితే అయ్యన్నకు అరుదైన శాసనసభ స్పీకర్ గా ఉన్నతమైన స్థానం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవకాశం కల్పించడంతో నర్సీపట్నంలో కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలా షులు అయ్యన్న గృహం వద్ద పాణాసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు.

17న శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి వార్షిక కళ్యాణత

భీమునిపట్నం, జూన్ 13, మేజర్‌న్యూస్: భీమిలి కొండపై వేం చేసి వున్న సౌమ్య చాలా దీషుడైన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి వార్షిక కళ్యాణత వైశానస ఆగమ శాస్త్ర ప్రకారం ఈ నెల 17న జేష్ట శుద్ధ ఏకాదశి సోమవారం సాయంత్రం 6.00 గంటల నుండి జరుగని నిర్వాహకులు రొంపిచర్ల సింగరాచార్యులు ఓ ప్రకటనలో తెలిపారు. భక్తులందరూ స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న తీర్ద ప్రసాదాలు సేకరించాలని కోరారు. తదితర వివరాలకు 8897436252 నంబరు ను సంప్రదించాలన్నారు.

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన

బీజేవైఎం రాష్ట్ర పదాధికారి సతీష్

నర్సీపట్నం, జూన్ 13, మేజర్‌న్యూస్: నర్సీపట్నానికి చెందిన బీజేవైఎం రాష్ట్ర పదాధికారి అడిగర్ల సతీష్ కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డిని ఢిల్లీలోని శాస్త్రి భవన్ లో కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న అడిగర్ల సతీష్ పలువురు కేంద్ర మంత్రులను కలుస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో మైనింగ్ మాఫియాను అరికట్టి పారదర్శకంగా ప్రభుత్వ అనుమతులతోనే మైనింగ్ జరపాలని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, పరిశ్రమల స్థాపనకు కృషి చేయాలని ఆయన కేంద్ర మంత్రిని కోరారు. సంక్షేమ కార్యక్రమాలకు, రైతాంగ సమస్యలు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, రాష్ట్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కేంద్ర మంత్రులను కోరినట్లు సతీష్ తెలిపారు. ఈ మేరకు కేంద్ర మంత్రులకు వినతి పత్రాలు అందజేసినట్లు ఆయన తెలిపారు.

విశాఖ సెంట్రల్ జైలులో

అంతర్జాతీయ రక్త దాన దినోత్సవం

ఆరిలోవ, జూన్ 13, మేజర్‌న్యూస్: రక్తదాన దినోత్సవం సందర్భంగా బ్లడ్ డోనర్స్ క్లబ్ హెల్పింగ్ హర్ట్స్ ఆధ్వర్యంలో విశాఖ సెంట్రల్ జైల్ లో ఉన్న పోలీస్ సిబ్బంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారిలో సూపరింటెండెంట్ ఆఫ్ జైల్స్ ఎస్ కిషోర్ కుమార్, ఎం వెంకటేశ్వర్లు (అడిషనల్ ఎస్పీ), పి ఎస్ రామచంద్ర రావు(డి.ఎస్.పి), కమలాకర్(డి.ఎస్.పి) తదితర ముఖ్యులతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో విశాఖ బ్లడ్ డోనర్స్ క్లబ్, హెల్పింగ్ హర్ట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు సాసుపల్లి రాజ కుమారి, ఇతర సభ్యులు కందాళ ఛాయా, ప్రవీణ్, విశాల్ పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

ఆర్టీవో శిరీష దేవి

ఆనందపురం, జూన్ 13, మేజర్‌న్యూస్: విద్యార్థులు ప్రయాణాలు చేస్తున్న స్కూల్ , కళాశాల బస్సులు నిబంధనలు పాటించి బస్సులకు సరైన రక్షణ చర్యలు చేపట్టాలని ఆర్టీవో శిరీష దేవి పేర్కొన్నారు. గురువారం గంభీరం ఆర్టీవో కార్యాలయం సమీపంలో స్కూల్ బస్సులను తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యత కారణంగా పలు ప్రమాదాలకు దారితీస్తున్నాయి అన్నారు స్కూల్, కాలేజీ బస్సులకు సంబంధించిన పత్రాలు, అందుబాటులో ఉంచి కండిషన్ లో ఉన్న బస్సులను నడపాలన్నారు . పాఠశాలలు పునః ప్రారంభం సందర్భంగా ప్రతిచోట తనిఖీలు ముమ్మరం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించిన 7 స్కూలు బస్సులపై కేసుల నమోదు సేసిఒక బస్సు సీజ్ చేశామన్నారు.

పద్మనాభంలో ఘనంగా

ముత్యాలమ్మ అమ్మవారి ఉత్సవం

పద్మనాభం, జూన్ 13, మేజర్‌న్యూస్: పద్మనాభం గ్రామజంక్షనులో కొలువు దీరిన ముత్యాలమ్మ గ్రామ దేవత అమ్మవారి ఉత్సవంను గురువారం గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు గ్రామ సమీపంలో ఉన్న గోస్తనీనది నుండి బిందెలతో ఆలయానికి తీసుకొచ్చి అమ్మవారి విగ్రహానికి నీలాభిషేకం చేసారు. అనంతరం భక్తులు అమ్మవారికి పసుపు కుంకుమలతో భక్తి శ్రద్ధలతో పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఉత్సవంతో పద్మనాభం జంక్షను కళకళలాడింది. ప్రతి సంవత్సరం మృగశిర కార్తెలో ఈ ఉత్సవంను చేయడం పూర్వం నుండి వస్తున్న ఆనవాయితీ. ఈ కార్యక్రమంలో ఆదధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

విజయనగరం టౌన్, జూన్ 13, మేజర్‌న్యూస్: ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని యూనియన్ ప్రతినిధులు సాయి రెడ్డి, కొసర దుర్గాప్రసాద్ లు డిమాండ్ చేశారు. గురువారం అయ్యన్నపేట వద్ద మద్యం దుకాణం వద్ద శాంతియుతంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలో 580 మంది అవుసోర్సింగ్ ఉద్యోగులు మద్యం దుకాణాల్లో పనిచేస్తున్నారన్నారు. నూతన మద్యం పాలసీ ద్వారా ప్రభుత్వ మద్యం దుకాణాలు ఎత్తి వేసి పాత విధానంలో కొనసాగిస్తున్నారని ప్రచారం జరుగుతోందన్నారు. ఇదే జరిగితే తాము ఉద్యోగం కోల్పోయి తమతో పాటు తమ కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదేళ్లుగా విధులు నిర్వహిస్తున్న తాము రోడ్డున పడకుండా ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. డిగ్రీలు చదువుకున్న తాము సేవలు అందించడం జరిగిందన్నారు. ఇప్పుడు తమ వయస్సు 30 దాటిపోవడంతో వేరే ప్రైవేట్ ఉద్యోగాలకు అర్హత ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. కాబట్టి తమను ఔట్సోర్సింగ్ లో ఉంచి ఉద్యోగ భద్రత కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతినిధులు బెల్లాన మధుసూదనరావు వసాది వెంకటేష్ ఏపి బేవరేజెస్ కార్పోరేషన్ సూపర్వైజర్లు, సేల్స్ మెన్స్, సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

అనాధ పిల్లలకు అన్నదానం



పరవాడ, జూన్ 13, మేజర్‌న్యూస్: అన్ని దానాలలో కన్నా అన్నదానం మిన్న అని జనసేన నాయకులు పరదేశి నాయుడు అన్నారు గురువారం పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు జన్మదినం సందర్భంగా భరణికం గ్రామంలో గల అనాధాశ్రమం లో జనసేన నాయకులు వర్రి పరదేశి నాయుడు ఆర్థిక సహాయంతో జనసేన సీనియర్ నాయకులు బుగిడి రామ గోవిందరావు (ఉమ్మడి విశాఖ జిల్లా కార్యదర్శి) ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమంలో తానాం మరియు ఈదులపాక బోసంగి జనసేన నాయకులు మరియు జన సైనికులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు

ఆనందపురం, జూన్ 13, మేజర్‌న్యూస్: ఓరల్ మరియు మాక్సిల్లో ఫేషియల్ సర్జరీ విభాగం, అనిల్ నీరుకొండ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ (సంగివలస) గురువారం మండల కేంద్రమైన ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహిం చారు. ఈ వైద్య శిబిరాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివా సరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి దంత సమస్యలు ఉన్న వెంటనే సంబంధిత వైద్యుల దగ్గరికి వెళ్లి పరీక్షలు చేయించుకోని చికిత్స పొందాలన్నారు. తమ పాఠశాల ఉచితంగా దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన అనిల్ నీరుకొండ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డెంటల్ వైద్యులు డాక్టర్ డి విష్ణువర్ధన్, డాక్టర్ సిహెచ్ నాగరాజు, డాక్టర్ దథిరావు కృష్ణవంశీ, డాక్టర్ శ్రీయ, డాక్టర్ శ్వేతాశ్రీ పాఠశాలలో గల సుమారు 100 మంది విద్యార్థులకు పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

29న జాతీయ లోక్ అదాలత్

శ్రీకాకుళం టౌన్, జూన్ 13, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశం మేరకు శ్రీకాకుళం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు అధ్యక్షులు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ జునైద్ అహ్మద్ మౌలానా గారు జూన్ నెల 29వ తారీకున జరగబోయే జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ సంఖ్యలో కేసులు రాజి చేయమని పోలీసు అధికారులను పబ్లిక్ ప్రాసిక్యూటర్లను న్యాయాధికారులను పెద్ద సంఖ్య లో పాల్గొని జాతీయ లోక్ అదాలత్ ఎక్కువ కేసులు రాజీ చేయాలని కోరారు ఈ సందర్భంగా జడ్జిగారు మాట్లాడుతూ పోలీసులు వ్యక్తిగత శ్రద్ధ వహించి ప్రతి కక్షదారునికి లోక్ అదాలత్ లో కేసులు రాజి చేసుకోవడం వల్ల కలిగే లాభాలు వివరించాలని తద్వారా కక్షిదారులు కేసులు రాజీ చేసుకునే సంసిద్ధత కలుగజేయాలని తెలిపారు చిన్న చిన్న రాజీ పడదగ్గ కేసులన్నీ లోక్ అదాలత్ ద్వారా రాజి చేసుకుంటే పోలీసులకు పెద్ద పెద్ద కేసులపై దృష్టి పెట్టె అవకాశం ఉంటుంది కావున సాధ్యమైనంత వరకు చిన్న చిన్న రాజీ పడదగ్గ కేసులన్నీ ఈ జాతీయ లోక్ అదాలత్ వేదికగా రాజకీయాలని కోరారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, సివిల్ జడ్జి సీనియర్ డివిజన్ ఆర్ సన్యాసినాయుడు పాల్గొన్నారు అలాగే గౌరవ సుప్రీంకోర్టు నందు పెండింగ్ లో ఉన్న కేసుల పరిష్కారం కోసం గౌరవనీయమైన సుప్రీంకోర్టు వారు 27 జులై, 2024 నుండి 3 ఆగస్టు, 2024 వరకు ప్రత్యేక లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నారు. ఉన్నత న్యాయస్థానం మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థలు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాయి మరియు కక్షిదారులకు అవసరమైన సహాయాన్ని అందిస్తున్నాయి. సంబంధిత జిల్లా లేదా రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థలు ఫిజికల్ /వర్చువల్ విధానంలో ముందస్తుగా లోక్ అదాలత్ సమావేశాలలో పాల్గొని కేసులలో రాజీ కుదుర్చుకొనుటకు కక్షిదారులకు వీలు కల్పిస్తున్నారు. ప్రత్యేక లోక్ అదాలత్ నందు కేసులను పరిష్కరించుకొనుటకు కక్షిదారులు కేసు వివరాలతో పాటు తమ సమ్మతిని ఇవ్వవచ్చు. న్యాయవాదులు సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలను మరియు పరిష్కారం కోసం ప్రత్యేక లోక్ అదాలత్ కు పంపవచ్చును. మరిన్ని వివరాల కోసం కక్షిదారులు లేదా వారి న్యాయవాదులు టోల్ ఫ్రీ నెం. 15100 కు లేదా వారి సమీప కోర్టు ప్రాంగణంలోని న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చు.

మొదలైన 'చంద్రన్న' సంక్షేమ, అభివృద్ధి పాలన

సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు

సారవకోట, జూన్ 13, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రన్న సంక్షేమ అభివృద్ధి పాలన ప్రారంభమైందని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు మొదటి సంతకం 16,347 మెగా డీఎస్సీ పై తొలి సంతకం తో నిరుద్యోగ యువతకు తీపి కబురు , ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు రెండువ సంతకం ద్వారా భూ బకాసురుల నుండి రక్షణ , మూడో సంతకం ద్వారా ఫెన్షన్ రూ.4000 పెంపు వలన అవ్వ, తాత, వితంతు,ఒంటరి మహిళలు,చేనేత, మత్స్యకార తదితరుల కు ప్రయోజనం. నాలుగో సంతకం అన్నా క్యాంటీన్ పునరుద్ధరణ ద్వారా పేదవాడు,కార్మికుడు,ఆటో డ్రైవర్,కూలి ఇలా వివిధ వర్గాలకు ఆర్థిక భారం తగ్గించి కడుపు నింపే ఒక మహత్తర పథకం. ఐదు సంతకం 'నైపుణ్య గణన, ద్వారా నిరుద్యోగ యువత కు ఉపాధి %డ% ఉద్యోగ కల్పన ఇలా ఎన్నికల ఇచ్చిన హామీలను అమలు చేసే దిసగా ప్రయత్నాలు ప్రారంభించడం అన్ని వర్గాలు హర్షిస్తున్నారని సారవకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కత్తిరి వెంకటరమణ అన్నారు.

ఖరీఫ్ సీజన్‌కు పూర్తికావచ్చిన

వరివిత్తనాలు పంపిణీ

- మండల వ్యవసాయశాఖ అధికారి రేగిడి విజయభారతి

- స్వర్ణ సాంబమసూరి వరివిత్తనాలు పంపిణీకి చర్యలు

గరుగుబిల్లి, జూన్ 13, మేజర్‌న్యూస్: ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ కి సంబంధించి రైతులకు అవసరమైన వరి విత్తనాలను పంపిణీ కార్యక్రమం దాదాపు పూర్తి చేయడం జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారిని రేగిడి విజయభారతి వెల్లడించారు. మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో గురు వారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధిం చి మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని రైతుభరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన వరి విత్తనాలను పంపిణీ పూర్తి చేశామన్నారు. మండలానికి సంబంధించి ఎంటియు 1064 రకము వరి విత్తనాలు 1900 క్వింటాలు వరి విత్తనాలు పంపిణీ పూర్తి చేయడం జరిగిందన్నారు.అదే విధముగా స్వర్ణమసూరి 300 క్వింటాలు, సాంబ మసూరి 300 క్వింటాలు వరి విత్తనాలను గురువారం పంపిణీ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఇప్ప టికే కాలువల పరిధిలోని ఆయా గ్రామాల రైతులకు కట్టెలు, జీలుగు, పిల్లిపెసర, విత్తనాలను పంపిణీ చేయడం జరిగిందని ఏవో విజయభారతి పేర్కొన్నారు.

మంచినీటి బావుల్లో క్లోరినేషన్ చర్యలు చేపట్టాలి

- జిల్లా పంచాయతీ అధికారి సత్యనారాయణ, ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ ఓ ప్రభాకర్ వెల్లడి

- శివ్వాంలో క్లోరినేషన్ పనులు పరిశీలించిన డి పి ఓ సత్యనారాయణ

గరుగుబిల్లి, జూన్ 13, మేజర్‌న్యూస్: వర్షాకాలం సీజన్ లో వ్యాధులు ప్రబలకుండా ఉండేలా గ్రామపంచాయతీల్లోని మంచినీటి బోరుబావుల్లో క్లోరినేషన్ చేసేందుకు అధికారులు తగు చర్యలు చేపట్టాలని పార్వతీపురం మన్యం జిల్లా పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ అన్నారు. మండల పరిధిలోని శివ్వాం గ్రామంలో గురువారం జిల్లా గ్రామీణ నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఓ ప్రభాకర రావుతో కలిసి మంచినీటి బోరుబావుల్లో చేపడుతున్న క్లోరినేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా డిపిఓ సత్య నారాయణ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లోని మంచినీటి బావుల్లో క్లోరినేషన్ చేపట్టాలని ఇప్పటికే గ్రామపంచాయతీ కార్యదర్శులకు తెలియజేయడం జరిగిం దన్నారు. అదేవిధంగా మంచినీటి బావులుతో పాటు బోరుబావుల సమీపంలో మురుగు నీరు నిలువ ఉండకుండా ఉండేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నా

రు. ఈపరిశీలనలో మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు , మండల ఇంజనీరింగ్ అధికారి గోపి గౌరీశంకర్రావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఇంజనీరింగ్ కళాశాలలో క్యాంపస్ ఎంపికలు

మర్రిపాలెం, జూన్ 13, మేజర్‌న్యూస్: విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ మెకానికల్ విభాగానికి చెందిన విద్యార్థి కు బెంగళూరుకు చెందిన కంపెనీకి ఎంపికయ్యాడు. ఈ ఎంపిక చెందిన విద్యార్థికి కంపెనీ వారు వార్షిక వేతనం 7.5 లక్షలు గా ఉంటుందని అని సంస్థ ప్రతినిధులు తెలియజేశారు. ఈ ఎంపికైన విద్యార్థికి కళాశాల చైర్మన్ జి.సత్యనారాయణ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి ప్రదీప్ వర్మ మరియు ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఆడారి తులసినాయుడు అభినందించారు.

అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు జరగాలి: ఏపీవో

మెలియాపుట్టి, జూన్ 13, మేజర్‌న్యూస్: అన్ని గ్రామాల్లో పనులు వేగవంతం చేయాలని మెలియాపుట్టి ఉపాధి ఏపివో రవి అన్నారు. గురువారం మండలం కేంద్రంలోని ఉపాధి కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. మండలంలో అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని, 150 మందికి తగ్గకుండా ప్రతి గ్రామంలో పనులు చేయాలని అన్నారు. కొలతల ప్రకారం రెండు పూటలు ఉపాధి వేతన దారులతో పనులు చేయించి గరిష్ట వేతనం వచ్చేలా ఫీల్డ్ అసిస్టెంట్ చూడాలన్నారు. పనులు వద్ద నీరు, నీడ ఉండాలని అన్నారు. ఈసి ఆదినారాయణ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు శ్రీరాం చాణుక్య, భాస్కరరావు, జగదీష్ ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గౌతు శిరీషకు కలెక్టర్ అభినందనలు

పలాస/మందస, జూన్ 13, మేజర్‌న్యూస్: ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారీ మెజారిటీతో శ్రీకాకుళం జిల్లా పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష శాసనసభ్యుని కు జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ మనజీర్ జిలాని సమూన్ అభినందనలు తెలిపారు. గురువారం ఉదయం కలెక్టర్ ను ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్ కు పుష్పగుచ్చం అందజేసి దుస్సాలువతో సత్కరించారు. అనంతరం నియోజకవర్గ సమస్యలు, అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు పలాస నియోజకవర్గ అభివృద్ధికి సహకరించా లని కలెక్టర్‌ను కోరారు.

ఘనంగా శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హోమంలు

-భక్తులకు అన్నసమారాధన కార్యక్రమము

-పలు ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

గరుగుబిల్లి, జూన్ 13, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో గురువారము శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హోమము లు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు ఉదయం సుప్రభాత సేవ, కాకడ హారతి, తదితర పూజ కార్యక్రమాలు జరి గాయి. అదేవిధంగా శ్రీషిరిడి సాయిబాబాకు విశేష అర్చనలు అభిషేకములు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞయాగకర్త, అసంఖ్యాక దేవాలయాల ప్రతిష్టాపకులు ఎస్ వి ఎల్ ఎన్ శర్మయాజి సంపూర్ణ సహాయ సహకారా లతో శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హోమములను నిర్వహించారు. అదే విధము గా ఈహోమములు చేయిం చు కోవడంవల్ల ఈతి బాధలు తొలగడంతో పాటు మనసులో కోరిన కోర్కెలు నెరవేరుతాయ ని తెలిపారు. ఆలయ అర్చకులు నల్లకాంతం శ్రీనువాసరావు శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హోమములను నిర్వహించడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈహోమంలో కార్యక్రమంలో పాల్గొన్న దంపతులకు దీక్షవస్త్రములను కమిటీ సభ్యులు అందజేశారు. అలాగే దాతలచే అన్నదానం కార్యక్రమమును నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.

పూజా కార్యక్రమాల్లో పాలకొండ, వీరఘట్టం, కొమిరి, అప్పాపురం , బొబ్బిలి తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు. ఈమేరకు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదములను అందజేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా పెద్దఎత్తున అన్న సమారాధన కార్యక్రమం నిర్వ హించారు.

గుర్తు తెలియని వాహనం

ఢీకొని మూగజీవ మృతి

డుంబ్రిగుడ, జూన్ 13, మేజర్‌న్యూస్: మండలంలోని అరకు పాడేరు జాతీయ రహదారి వద్ద బుధవారం రాత్రి గుర్తుతెలియని వాహనం మూగ జీవి దూడకు ఢీకోవడంతో ప్రమాదానికి గురైంది. దూడకు తీవ్ర దెబ్బలు కావడంతో గుర్తించిన స్థానికులు మూగ జీవికి ప్రథమ చికిత్స నిర్వహించిన మృతువాత చెందింది.

ఘనంగా కొంగసింగి మరిడిమాంబ అమ్మవారి పండుగ

గొలుగొండ, జూన్ 13, మేజర్‌న్యూస్: గొలుగొండ మండలం కొంగసింగి గ్రామంలో గురువారం మరిడిమాంబ అమ్మవారి పండుగను గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం నుండే భక్తులు అమ్మవారిని దర్శించుకొని పసుపు కుంకుమలు సమర్పించి తమ మెక్కులు చెల్లించుకున్నారు. పండుగ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని సర్పంచ్ నూకరత్నం, వరహాలబాబు తెలిపారు. అనంతరం అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు.

ఆదివాసీ స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ జారీ చేయాలి

అరకులోయ, జూన్ 13, మేజర్‌న్యూస్: గిరిజన నిరుద్యోగ సమస్యను నిర్మూలించడంలో భాగంగా ఆదివాసీ స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ ను తక్షణమే జారీ చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం కమిటీ విజ్ఞప్తి చేసింది. స్థానిక గిరిజన సంఘం కార్యాలయ భవనంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్, ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ధర్మనపడాల్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ పై ప్రకటన విడుదల చేయాలని కోరారు. మెగా డీఎస్సీ పై తొలి సంతకం చేసిన ముఖ్యమంత్రి ఆదివాసీ స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ జారీపై కూడా తగు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. జాతీయ విద్యా హక్కు చట్టం ప్రకారం రాష్ట్రంలో వేలాది టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గత కొంతకాలం నుంచి ఖాళీగా ఉన్న టీచర్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కొన్నేళ్లుగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తే నిరుద్యోగ సమస్య కొంతవరకు తగ్గుతుందని వారు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా అరకు బహిరంగ సభలో చంద్రబాబు ఇచ్చిన హామీ ప్రకారం జీవో నెంబర్ 3 కు చట్టబద్ధత కల్పించాలన్నారు. నూటికి నూరు శాతం రిజర్వేషన్ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉండాలని వారు

కోరారు. జీవో నెంబర్ 3 రిజర్వేషన్లు అమలు పరచకపోతే ఉన్నత విద్యాభ్యాసం చేసి ఇళ్లల్లో ఖాళీగా ఉన్న నిరుద్యోగ గిరిజనులకు పలు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం లేకపోలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఖాళీ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకున్నప్పటికీ జీవో నెంబర్ 3 అమలులో లేకుంటే గిరిజన నిరుద్యోగులకు ఎటువంటి ప్రయోజనం చేకూరదని వారు అభిప్రాయపడ్డారు. ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తగు చర్యలు చేపట్టి జీవో నెంబర్ 3 ను అమలు పరచడమే కాకుండా ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ జారీ పై చర్యలు తీసుకోవాలని పొద్దు. బాలదేవ్, ధర్మన్న పడాల్ విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు చినబాబు, సురేష్ కుమార్, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కోళ్ల కు ఘనస్వాగతము పలికిన

రంగరాయపురం ప్రజలు టీడీపీ కార్యకర్తలు

లక్కవరపుకోట, జూన్13, మేజర్‌న్యూస్:మండలం లోని రంగరాయపురం గ్రామ ప్రజలు ఎస్ కోట ఎమ్మెల్యే గా ఘన విజయము సాధించి మొదటి సారి తమ గ్రామానికి రావడం తో ఆమెకు టీడీపీ కార్యకర్తలు నాయకులు ఘన స్వాగతం పలికారు ఆమెను టీడీపీ ప్రచార రథం పై ఊరేగిస్తూ సంబరము జరుపు కున్నారు మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు సర్పంచ్ రామలక్ష్మి ల ఆధ్వర్యము లో యువత మహిళలు ఈ కార్యక్రమం లో పాల్గొని డాన్స్ లు చేస్తూ సందడి చేసారు మేళ తాళాలలు బారి భాంసంచ పేల్చుతూ గ్రామం మొత్తం ఊరేగించారు ఈ సందర్భంగా తనపై ఇంత అభిమానం చూపిస్తున్న రంగరాయ పురం ప్రజలకు నాయకులకు లలిత కుమారి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో కోళ్ల రాంప్రసాద్ ఇతర నాయకులూ పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాల్లో వరి విత్తనాలు సిద్ధం

ఏవో సుధారాణి

గొలుగొండ, జూన్ 13, మేజర్‌న్యూస్: గొలుగొండ మండలంలో ఆరు రైతు భరోసా కేంద్రాల్లో వరి విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయ అధికారులు సుధారాణి గురువారం తెలిపారు. చోద్యం, కొత్త మల్లంపేట, జోగంపేట, గుండుపాల, ఏఎల్ పురం రైతు భరోసా కేంద్రాల్లో శ్రీకాకుళం సన్నాలు, 1064, సాంబమసూరి, సోనా మసూరి, తెలంగాణ సన్నాలు వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని అమె చెప్పారు. వరి విత్తనాలు కావలసిన రైతులు యొక్క ఆధార్ కార్డు పట్టాదారు పాస్ బుక్‌లు ఆయా రైతు భరోసా కేంద్రాలకు తీసుకువెళ్లి ఆన్లైన్ చేయించుకోవాలని ఆమె సూచించారు.

ఐదుహామీల పైసీఎం సంతకాలు

జూలైలో రూ. 7వెలు పింఛను

వంగర, జూన్ 13, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్య మంత్రి గా నారాచంద్రబాబు నాయుడు శు క్రవారం సాయంకాలం 4.41 గంటల కు బాధ్యతలు చేపట్టి న వెంటనే మెగా డిఎస్సీ పైతో తొలి సంతకం చేశారు. రెండవ సంతకం లాండ్ టైట్లింగ్ యాక్టు పైన, మూడవ సంతకం పింఛను రూ.4 వేలపెంపు,నాల్గవ సైన్ అన్నా క్యాంటీన్ పునరుద్ధరణ,నైపుణ్య గణన పై ఐదవ సంతకం చేశారు.దీంతో ప్రజలు హర్షాతిరేఖాలు వ్యక్తం చేస్తున్నారు. బుధవారం నాడు ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. మెగాడి ఎస్సీలో 16347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి తొలిసంతకం చేశారు. ఇందులో స్కూల్ అసిస్టెంట్ లు7725 పోస్టులు, ఎస్జీటిలు 6371, టిజిటీ లు1781,పీ ఈ టీలు 132, ప్రిన్సిపాల్ పోస్టులు 52,పీ జిటీలు 286 పోస్టులు భర్తీకి సంతకాలు చేశారు. ముందుగా హామీల మేరకు ఈఐదిం టిపై తొలిసంతకాలుచేశారు.ఇచ్చిన మాట నిలబెట్టు కొన్నారని సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. వచ్చే నెల నుంచి కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ప్రభుత్వం రూ.6 వేలు వరకూ అందించనుంది. గతంలో ఎన్నడూ ఈ స్థాయిలో లబ్ధి చేకూరలేదని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమకు ఈ స్థాయిలో పింఛన్ అందిస్తారని ఊహించలేదన్నారు. పెరిగిన ధరలు, ఇతర ఖర్చులు, తమ పరిస్థితిని అర్థం చేసుకుని కూటమి రెట్టింపు పింఛన్ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. దివ్యాంగులకు ఇతర లబ్ధిదారుల కంటే ఎక్కువ మొత్తంలో పెన్షన్ ఇచ్చిన ఘనత టీడీపీకే దక్కిందని వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రూ.1000 ఉండేది. దాన్ని రాష్ట్ర విభజన తరువాత రూ.2 వేలకు పెంచారు. గత ఎన్నికల్లో భాగంగా టీడీపీతో పాటు వైసీపీ అధికారంలోకి వస్తే రూ.3వేలు పింఛన్ ఇస్తామన్నారు. దానికి అనుగుణంగా వైసీపీ పెంచి ఐదేళ్లపాటుఇచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే రూ.6వేలు ఇస్తామని, ఆ మొత్తాన్ని ఏప్రిల్ నుంచే కలిపి ఇస్తామని హామీ ఇచ్చారు. ఏప్రిల్ నుంచి జూన్ వరకుప్రభుత్వంరూ .మూడు వేలు చొప్పున అందించింది. ఈ మూడు నెలలకు హామీలో భాగంగా ఏప్రిల్, మే, జూన్ మూడు నెలల బకాయిలు రూ.9 వేలతో పాటు జూలై పింఛన్ రూ.6వేలు మొత్తం రూ.15 వేలు అందించనున్నారనితెలిసింది. టీడీపీ హయాంలోనే మేలు జరిగిందని దివ్యాంగులుఅంటున్నారు. ప్రభుత్వ శాఖల్లో బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ మెగా డీ ఎస్ సీ మీదను తొలిసంతకం చేసారు. గతంలో దివ్యాంగులకు టీడీపీ మోటారుసైకిళు ఇచ్చింది. అనేక శాఖల్లోని బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేసింది. పేదల విన్నపా న్ని కూటమి ఆలకించి రూ.6వేలు చేయడంచాలాసంతోషంగా ఉందని దివ్యాంగులు అంటున్నారు. వితంతు ,వృద్ధాప్య, ఒంటరిమహిళ, తదితరులకు వచ్చే నెలలోప్రతీ ఒక్కరికీ రూ. 7వేల రూపాయలు వంతున అందనుంది. వీరికి కూడాఏప్రియల్ నెల నుండి ప్రతీ నెలకుఅదనంగాకూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానేకాబోయే నూతన ముఖ్యమంత్రి నరాచంద్ర బాబు నాయుడు ఎన్నికల ముందు హామీఇచ్చి నవిషయంవిధితమే.ఈ హామీ మేరకు జులై నెలకు పించనర్లకు ఏడు వేల రూపాయలు వంతున, వికలాంగుల కు15 వేల రూపాయలు వంతున ప్రభుత్వం అందించనుంది. ఇప్పుడు మీరు చూస్తే మొత్తం రూ.7 వేలు పెన్షన్ ఓట్టం వస్తుంది. అది ఎలా అంటే, జూలై నుండి 4 వేలు మరియు ఏప్రిల్ నెలలో ప్రకటించిన 3 వేలు కూడా వస్తుంది అని తెలిజేశారు. ఇందులో కూడా వికలాంగులకు రూ.6 వేలు లభిస్తుంది. ఇంతకు ముందు అధికారులు రూ.4,400 కోట్లు పెన్షన్ సంబంధించి ఖర్చు అవ్తుంది అని అంచేన చేయబడింది. కానీ ఆగష్టు ఈ కార్చు రూ.2,800కోట్లు నెలకు తగ్గుతుంది అని తెలిజేశారు. ఏప్రిల్ నెలలో మీకు రూ.3 వేలు మొత్తం మాత్రమే లభిస్తుంది, ఎందుకంటే ఏప్రిల్ నెల రూ.1,000 ఇంతకు ముందే మీకు లభించింది కాబట్టి ఏప్రిల్ నెలలో వాగ్దానం చేసిన మొత్తంలో మీకు రూ.3,000 ఇప్పుడు లభిస్తుంది. రాష్ట్రంలో మొత్తం వికలాంగులు ఉన్నారు. ప్రస్తుతం వారికి రూ.3,000 లభిస్తుంది. ఇప్పుడు ఉన్న ప్రభుత్వం రూ.6 వేలు వికలాంగులకు అందిస్తారు అని మనిఫెస్టోలో నిర్వహించారు. ఈ వాగ్దానం ఇప్పుడు అమల చేస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థుల కిట్లు పంపిణీ

కోటబొమ్మాళి, జూన్13, మేజర్‌న్యూస్: ఈ విద్యా సంవత్సరానికి గాను మండలంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు కిట్లను పంపిణీ చేస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు ఎస్. అప్పలరాజు, ఎల్వీ ప్రతాప్ తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్న 12 ఉన్నత, 94 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు బుధ, గురువారాల్లో కిట్లను తరలించారు. ఒకటి నుంచి పదవ తరగతి విద్యార్థులకు 5710 స్కూల్ బ్యాగ్ లు, 4122 బెల్టులు, 5704 జతల బూట్లు, 11408 షాక్స్, 35124 నోటుపుస్తకాలు, 44929 పాఠ్య పుస్తకాలు మండలానికి చేరగా వాటిని పంపిణీ చేస్తున్నట్లు ఎంఈఓలు తెలిపారు. ఒక్కో విద్యార్థికి మూడు జతలు చొప్పున యూనిఫాంలు ఇంకా రావాల్సి ఉందని, మండలానికి చేరిన వెంటనే పంపిణీ చేస్తామని తెలిపారు.

విత్తనాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

మాకవరపాలెం, జూన్ 13, మేజర్‌న్యూస్: వరి విత్తనాలు పొందేందుకు రైతులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి చిరంజీవి తెలిపారు. రాయితీపై 1061, 1064, సోనామసూరి, సాంబమసూరి, తెలంగాణ సాంబ, ఆర్‌జీఎల్ 2537, ఎంటీయూ 1318 రకాల విత్తనాలు అందజేయనున్నట్లు చెప్పారు. మండలంలోని 15 రైతు భరోసా కేంద్రాల పరిధిలో ఉన్న రైతులకు 850 క్వింటాళ్ల విత్తనాలు అవసరమని ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. విత్తనాలు కావలసిన రైతులు వెంటనే రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని

మట్టి రోడ్డు ఏర్పాటుకు శ్రీనివాసరావు ఆర్థిక సహకారం

పూసపాటిరేగ, జూన్ 13, మేజర్‌న్యూస్ : మండలంలోని లంకలపల్లి పాలెం గ్రామానికి చెందిన ఇనపకుర్తి వెంకట శ్రీనివాసరావు గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి తన వంతు ఆర్థిక సహకారాన్ని అందించి ఔదార్యాన్ని చాటుకున్నారు. లంకలపల్లి పాలెం గ్రామం నుంచి మూడు కిలోమీటర్ల దూరంలో అత్యంత దగ్గర కాలిబాట రహదారి ఉండేది. ఈ రహదారికి సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో ఇరు గ్రామాలకు చెందిన వారు వేరే మార్గం ద్వారా రాకపోకలను సాగించేవారు. ఫలితంగా పాదచారులతో పాటు ద్విచక్ర వాహనదారులు పలు అవస్థలు పడేవారు. దీనిపై ప్రజా ప్రతినిధులు కూడా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల రహదారి ఏర్పాటు కాకుండా స్థానికులు నరకయాతన పడాల్సి వచ్చేది. ప్రజలకు ఎలాగైనా రహదారి సౌకర్యాన్ని అందించాలన్న లక్ష్యంతో లంకలపల్లి పాలెం గ్రామానికి ఐవీఎస్ శ్రీనివాసరావు రూ. 60 వేల ఆర్థిక సహకారంగా అందించడమే కాకుండా జెసిపి ద్వారా కంకర రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇలా అర కిలోమీటర్ మేర రహదారిని నిర్మించడంతో రహదారి సమస్యకు ఇబ్బందులు తొలగినట్లు అయింది. తెదేపా ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పదవి స్వీకారం చేపట్టడంతో ఇటువంటి సందర్భాన్ని పురస్కరించుకొని రహదారి నిర్మాణానికి తను వంతు ఆర్థిక సహకారం అందించి కంకర రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు ఐవీఎస్ శ్రీనివాసరావు తెలిపారు. ఇలా రహదారిని నిర్మించడం వలన పరిశ్రమలకు వెళ్లే కార్మికులకు కూడా రహదారి ఉపయోగపడటంతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కాకుండా నిర్మించిన రహదారి ద్వారా ప్రయాణం చేయడం వలన సమయం కూడా ఆదా అవుతుందని శ్రీనివాసరావు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

బాడంగి, జూన్ 13, మేజర్‌న్యూస్: గజరాయన వలస సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలలో ఎరుకులపాకలు, పెదపల్లి, తెంటువలస, పిండ్రంగివలస,వీరసాగరం, డొంకినవలస రైల్వే స్టేషన్,డొంకినవలస విలేజ్, పిన్నవలస, కోడూరు, అచ్చియ్యపేట, గోళ్ళలపేట,బ్రమన్నవలస కు నేడు ఉదయం 07:00 గంటలు నుండి మధ్యాహ్నం 01:00 వరకు శుక్రవారం విద్యుత్ సరఫరా నీలిపివెయ్యడం జరుగుతుందని మండల విద్యుత్ అధికారి శ్రీనివాసరావు తెలిపారు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం ఉదయం విద్యుత్ లైన్ కిందన ఉన్న చెట్టు కొమ్మలు తొలగించడం జరుగుతున్నది కనుక విద్యుత్తు వినియోదారులు అందరూ విద్యుత్ అంతరాయనకి సహకరించాలని ఆయన కోరారు.

విద్యార్థులకు యూనిఫామ్ బుక్స్ కిడ్స్ పంపిణీ

బాడంగి, జూన్ 13, మేజర్‌న్యూస్: బాడంగి జడ్పీ పాఠశాలలో గురువారం పాఠశాల పునః ప్రారంభం సందర్భంగా ప్రభుత్వం ఉచితంగా విద్యార్థులకు స్టూడెంట్స్ కిడ్స్‌ను సరఫరా చేసింది దానిలో భాగంగా వాటినిప్రధానోపాధ్యాయులు దత్తి సత్యనారాయణ ఎంఈఓ 2 రాజేశ్వరి చేతుల మీదుగా పంపిణీ చేసారు ఈ కిడ్స్ లో ప్రధానంగా నోట్ పుస్తకాలు, టెక్స్ట్ బుక్స్ యూనిఫామ్,బ్యాగ్, షూ, సాక్షులు, బెల్టు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రపంచంలో తెలుగుజాతి అత్యున్నత
స్థాయిలో ఉండాలి చంద్రబాబు

పలాస/మందస, జూన్ 13, మేజర్‌న్యూస్: గతంలో ఎన్నో ఎన్నికలు చూశామని.. ఈసారి ప్రజలు చరిత్రాత్మక తీర్పు ఇచ్చారని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ఘన విజయం సాధించామని చెప్పారు. కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. ప్రపంచంలో తెలుగుజాతి అత్యున్నత స్థాయిలో ఉండాలని చంద్రబాబు ఆకాంక్షించారు. అలిపిరి వద్ద క్లైమోర్ మైన్స్ దాడి జరిగినప్పుడు ప్రాణాలతో బయటపడ్డానని. శ్రీ వేంకటేశ్వరస్వామే తనను కాపాడారన్నారు. రాష్ట్రానికి, తెలుగుజాతికి తాను చేయాల్సింది గుర్తించి స్వామి ప్రాణభిక్ష పెట్టారన్నారు. ఆర్థిక అసమానతలు తొలగించడమే తమ ధ్యేయమని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌ను పేదరికం లేని రాష్ట్రంగా మార్చాలన్నారు. ఉదయం నిద్రలేస్తూనే నిండు మనసుతో ఒక్క నిమిషం శ్రీ వేంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తానని తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటానని చెప్పారు.

15వ తేదీన కేజే.పురంలో శ్రీరాధాకృష్ణ తీర్థం

మాడుగుల, జూన్13, మేజర్‌న్యూస్: మాడుగుల మండలంలో కేజే.పురం గ్రామంలో 15వ తేదీ శనివారం మాడుగుల దబ్బ గుంట మార్గం రాపేటి వారి కల్లాల వద్ద శ్రీ రాధాకృష్ణ తీర్థ మహోత్సవం గ్రామ ప్రజల ఆర్థిక సహాయంతో నిర్వహిస్తున్నామని శ్రీ రాధాకృష్ణ ఆలయ నిర్వహకులు గురువారం ఉదయం తెలిపారు. ఈ తీర్థ మహోత్సవం లో మధ్యాహ్నం 3వేల మందికి భారీ అన్న సమారాధన, జిల్లా స్థాయి ఎడ్ల పందాలు పలు రకాలుగా నేలవేషాలు, రాత్రికి విశాఖపట్నం వారిచే డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమాలు రాధాకృష్ణ యూత్ ఆధ్వర్యంలో తీర్థం అతి వైభవంగా జరుగుతుందని ఆలయ నిర్వహకులు తెలిపారు. ఈ తీర్థ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

బిఎల్ఓలకు ఎన్నికల సంగం విడుదల
చేయక విచారం వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

లక్కవరపుకోట, జూన్13, మేజర్‌న్యూస్: మండలం లో గత కొన్నేళ్లుగా బూత్ లెవెల్ అధికారులు గా సూపర్ వైసర్లు గా విధులు నిర్వహిస్తున్న వి ఆర్ ఓ లకు సచివాలయ ఉద్యోగులకు ఎన్నికల కమిషన్ ద్వారా అందవలసిన గౌరవవేతనము ఇప్పటి వరకు విడుదల చేయలేదని సార్వత్రిక ఎన్నికల కోసం కొత్త ఓటర్ల నమోదు ఓట్ల తొలగింపు ఓటర్ స్లిప్స్ పంపిణీ వంటి అన్ని పనులు ఎప్పటి నుంచో చేస్తున్నామని ఎన్నికల విధులను కూడా నిర్వహించినప్పటికీ గౌరవ వేతనం క్రింద ఇస్తామన్న 500 చాలా నెలలుగా పెండింగులో పెట్టరని ఉద్యోగులు విచారం వ్యక్తము చేస్తున్నారు దీనిపై సంబంధిత అధికారులను వివరణ కోరగా బకాయిలు 2021 వరకు విడుదల చేసినవి ఆయా ఉద్యోగులకు అందించామని 2022 నుంచి వున్నా బకాయిలు ఇప్పటివరకు రాలేదని ఈ విషయము జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళతాము అని తెలిపారు.

ప్రభుత్వ బడికి ప్రత్యామ్నాయం లేదు

రామాభద్రపురం, జూన్ 13, మేజరున్యూస్: విద్యార్థిలో నైతిక, ప్రజాస్వామ్య విలువలు పెంపొందించేవి,మానవత్వాన్ని విద్యార్థిలో పరిమళింప చేసేవి, ప్రశ్నించే తత్వం, పరిశోధనాలపై ఆసక్తి, సమానత్వపు ఆలోచనలు, చదువుకున్న చదువును సమాజం హితం కోసం వినియోగించేలా చేసేవి ప్రభుత్వ పాఠశాలలేనని ప్రభుత్వ పాఠశాలకు ప్రత్యామ్నాయం లేదని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి కొనసాగించాలని నాయుడు వలస పాఠశాల ఆంగ్ల భాష పాఠశాల సహాయకులు జె సి రాజు తల్లిదండ్రులు కు అవగాహన కల్పించారు. గురువారం పాఠశాలలు పునః ప్రారంభ మైన నేపథ్యంలో విద్యార్థులతో కలిసి తల్లిదండ్రులు గృహాలను ఆయన సందర్శించారు. పాఠశాలకు హాజరుకాని, కొత్తగా ప్రవేశం పొందుతున్న విద్యార్థుల తల్లితండ్రులతో మాట్లాడేరు. విద్యార్థి పరిపూర్ణ మూర్తిమత్వం కలిగిన వ్యక్తిగా భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడాలంటే పిల్లలను ప్రభుత్వ బడిలో చదివించాలని కోరారు. ఉపాధ్యాయులు పాఠశాలలో బాధ్యతతో, చిత్త శుద్ధితో పని చేస్తున్నారని, నాణ్యమైన విద్యను ఉపాధ్యాయులు విద్యార్థులకు అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం కూడా విద్యార్థులకు అవసరమైనసామాగ్రితో విద్యా కిట్ లను, పోషకాలతో కూడిన మధ్యాన్నం భోజనం, డిజిటల్ విద్య సమకూరుస్తున్నాయని వాటిని వినియోగించు కోవాలనికోరారు.లిప్రభుత్వ బడికి ప్రత్యామ్నాయం లేదులి. రామాభద్రపురం. మేజరు. న్యూస్ విద్యార్థిలో నైతిక,ప్రజాస్వామ్య విలువలు పెంపొందించేవి,మానవత్వాన్ని విద్యార్థిలో పరిమళింప చేసేవి, ప్రశ్నించే తత్వం, పరిశోధనాలపై ఆసక్తి, సమానత్వపు ఆలోచనలు, చదువుకున్న చదువును సమాజం హితం కోసం వినియోగించేలా చేసేవి ప్రభుత్వ పాఠశాలలేనని ప్రభుత్వ పాఠశాలకు ప్రత్యామ్నాయం లేదని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి కొనసాగించాలని నాయుడు వలస పాఠశాల ఆంగ్ల భాష పాఠశాల సహాయకులు జె సి రాజు తల్లిదండ్రులు కు అవగాహన కల్పించారు. గురువారం పాఠశాలలు పునః ప్రారంభ మైన నేపథ్యంలో విద్యార్థులతో కలిసి తల్లిదండ్రులు గృహాలను ఆయన సందర్శించారు. పాఠశాలకు హాజరుకాని, కొత్తగా ప్రవేశం పొందుతున్న విద్యార్థుల తల్లితండ్రులతో మాట్లాడేరు. విద్యార్థి పరిపూర్ణ మూర్తిమత్వం కలిగిన వ్యక్తిగా భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడాలంటే పిల్లలను ప్రభుత్వ బడిలో చదివించాలని కోరారు. ఉపాధ్యాయులు పాఠశాలలో బాధ్యతతో, చిత్త శుద్ధితో పని చేస్తున్నారని, నాణ్యమైన విద్యను ఉపాధ్యాయులు విద్యార్థులకు అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం కూడా విద్యార్థులకు అవసరమైనసామాగ్రితో విద్యా కిట్ లను, పోషకాలతో కూడిన మధ్యాన్నం భోజనం, డిజిటల్ విద్య సమకూరుస్తున్నాయని వాటిని వినియోగించు కోవాలనికోరారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుకి శుభాకాంక్షలు తెలిపిన గౌరీ నాయుడు

లక్కవరపుకోట, జూన్ 13, మేజర్‌న్యూస్: కిత్తన్నపేట గ్రామానికి చెందిన యువ సాహితీవేత్త, రచయిత, విశ్లేషకుడు, సోమ సుందర్ లిటరరీ ట్రస్ట్ కోఆర్డినేటర్, రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కిలారి గౌరీ నాయుడు నాల్గవసారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన శ్రీ నారా చంద్రబాబునాయుడును అమరావతి లో కలిసి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. "తెలుగు జాతి గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు"అనే శీర్షికతో గౌరీ నాయుడు రాసిన దీర్ఘ కవితను మే 22న ఎస్.కోట సిరికి రిసార్ట్స్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, ఇందుకూరి సుధారాణి, గీతం విద్యాసంస్థల అధ్యక్షుడు, ఎంపీ మతుకుమిల్లి శ్రీ భరత్ ఆవిష్కరించారని గుర్తు చేసుకున్నారు. నీతి, నిజాయితీ, యథార్థత, విశ్వసనీయత, విలువలకు ప్రతీకగా నిలిచే పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు గురించి నేటి యువతరానికి పరిచయం చేయాలనే ఉద్దేశంతో ఈ దీర్ఘ కవితను రాయడం జరిగిందని గౌరీ నాయుడు తెలిపారు. ఈ దీర్ఘ కవితను ఆవిష్కరించిన చంద్రబాబు గౌరీ నాయుడుని అభినందిస్తూ భవిష్యత్తులో మరెన్నో ప్రజా చైతన్య కావ్యాలు, రచనలు రాయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గౌరీ నాయుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం, జనసేన పార్టీల అధినేతలు, నాయకులు ఎన్టీ రామారావు గారికి భారతరత్న తీసుకురావడానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని గౌరీనాయుడు పేర్కొన్నారు. . ఈ సందర్భాన్ని స్మరించుకుంటూ తల్లిదండ్రులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు, హర్షం వ్యక్తం చేశారు.

ప్రదాన మంత్రి భీమా జ్యోతి చెక్కును మృతిని భార్యకు అందజేసిన బ్యాంకు అధికారులు

లక్కవరపు కోట, జూన్13, మేజర్‌న్యూస్: మండలం లోని ఖాసాపేట గ్రామానికి చెందిన చిమ్మ రమణ ఈ మధ్య మరణించడం జరిగింది ఆతను ఎల్ కోట గ్రామీణ వికాస్ బ్యాంకు లో గల ఖాతా ద్వారా ప్రధానమంత్రి భీమా జ్యోతి జీవన యోజన పాలసీ తీసుకోవడం తో మృతుని తరుపున 2 లక్షల భీమా వచ్చింది ఆ డబ్బులకు సంబందించిన చెక్కును అతని భార్య చిమ్మ యర్నమ్మకు గురువారం బ్యాంకు అధికారులు అందజేశారు ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఫీల్డ్ ఆఫీసర్ సురేష్ అకౌంటెంట్ రాజేష్ లు మాట్లాడుతూ మా బ్యాంకు లో ఖాతా కలిగిన వాళ్ళు పీ ఎం ఎస్ బి వై బి పీ ఐ పీ ఎం జె జె బి వై పథకాల్లో చేరాలని దీనివలన అకౌంట్ హెూల్డర్ మరణిస్తే కుటుంబానికి భీమా సొమ్ము కొంతైనా భరోసా ఇస్తుందన్నారు ఈ కార్యక్రమం లో బి సి పాయంట్ ఏరియల్ మేనేజర్ చలు మూరి మాధవరావు పాల్గొన్నారు.

టెక్కలి ఇన్ఫాంట్ జీసస్ హై స్కూల్లో అధిక రేట్లకు అమ్ముతున్న పాఠ్యపుస్తకాలు

టెక్కలి, జూన్ 13, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో ఉన్న ఇన్ఫాంట్ జీసస్ హై స్కూల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్నారని విద్యార్థులు యొక్క తల్లిదండ్రుల వినతి మేరకు టెక్కలి ఎబివిపి నాయకులు పాఠశాల సందర్శించి పుస్తకాలు అధిక రేట్లకు అమ్మడం వాస్తవం అని తెలుసుకుని ఏబీవీపీ రాష్ట్ర ఎస్కూటివ్ మెంబర్ కొన్ని మురళి, శ్రీకాకుళం కన్వీనర్ సిగిలిపల్లి మదన్ కుమార్ స్కూల్ యాజమాన్యం ను విద్యార్దులు ఇచ్చిన విన్నపం ను అరా తియాగా ఆ స్కూల్ లో విద్యార్దులు తల్లిదండ్రులు చెప్పేది నిజమే అని నిర్ధారించి స్కూల్ స్టాఫ్ ను నిలదీయగా వారు వేరు వేరు సమాధానాలు చెప్పటం జరిగినది. అప్పుడు ఏ బి వి పి సభ్యులు టెక్కలి ఎంఈఓ 1 తులసీరావ్ కి సమాచారం అందించి అక్కడ పాఠ్య పుస్తకాలు వ్యాపారాన్ని గుట్టురట్టు చేయటం జరిగినది. తదుపరి స్కూల్ యొక్క సదుపాయాలు పరిశీలించడం జరిగింది అందులో బాగంగా క్లాస్ రూం లు శుభ్రం గా వుంచి అలాగే బాత్ రూమ్ లు కూడా పరిశుభ్రం గా వుండాలి లేకపోతే తదుపరి చర్యలకు బాధ్యులు అవుతారని వివరించటం జరిగినది.తదుపరి టెక్కలి ఎం ఈ ఓ తులసీరావు డిప్యూటీ డి ఇ ఓ కు విషయాన్ని తెలియజేయాగా పాఠశాలకు డిప్యూటీ డిఇఓ,మరియు ఎం ఈ ఓ ఇరువురు కలసి పాటశాల లో గల నిలువ ఉంచిన పుస్తకాల గదులను ఏబీవీపీ నాయకులు ఆధ్వర్యంలో పరిశీలించి తదుపరి తాళాలు వేయడం జరిగింది. ఇటువంటి పాఠశాల పై కఠిన చర్యలు తీసుకోవాలని ఏబీవిపి నాయకులు డిమాండ్ చేశారు. దానికి ప్రభుత్వ అధికారులు సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామని డిప్యూటీడీఈవో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎబివిపి నాయకులు కొన్ని మురళి, మదన్, విశ్వనాథ్, శ్యామ్ సంతోష్, ఎబివిపి కార్యకర్తలు విద్యార్థులు ,విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొనటం జరిగింది.

అచ్చన్న ను కలిసిన అట్టాడ

సంతబొమ్మాలి, జూన్ 13, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా కింజరపు అచ్చం నాయుడు ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా విజయవాడ కరెన్సీ నగర్ లో గల ఆయన నివాసంలో పార్వతిపురం వాస్తవ్యులు ప్రముఖ నాడీ జ్యోతిష్యులు మురుపాక కాళిదాసు శర్మ తో సంతబొమ్మాలి మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు అట్టాడ రాంప్రసాద్ కలిసి శుభాకాంక్షలు తెలియజేసి పుష్పగుచ్చం అందించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

పాతపట్నం ఆదర్శ పాఠశాలలో మిగులు సీట్ల భర్తీకి ప్రవేశ పరీక్ష

పాతపట్నం, జూన్ 13, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పాతపట్నం ఆదర్శ పాఠశాలలో 7, 8, 9 తరగతుల్లో మిగిలి ఉన్న ఖాళీ సీట్లను రిజర్వేషన్ ప్రకారంగా భర్తీ చేయుటకు గురువారం ప్రవేశ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలను ఏ.పీ మోడల్ స్కూల్ పాతపట్నం ప్రిన్సిపల్ కె.వి రత్న కుమారి పర్యవేక్షించారు. ఈ పరీక్షకు 7వ తరగతికి 23 మంది, 8వ తరగతి కి 9 మంది, 9వ తరగతి కి 8 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు వ్రాసారు. ఈ పరీక్షలు వ్రాసిన విద్యార్థులకు అర్హత బట్టి మిగులు సీట్లు భర్తీ చేయనున్నట్లు ప్రిన్సిపాల్ రత్నకుమారి తెలిపారు.

విత్తనాలకోసం ముందస్తు పేర్లు నమోదు చేసుకోవాలి
ఇంచార్జి వ్యవసాయాధికారి -అప్పారావు

సంతబొమ్మాళి, జూన్ 13, మేజర్‌న్యూస్: ఖరీఫ్ సీజన్‌కు బంధించి వ్యవసాయ శాఖ ద్వారా రాయితీ పై వివిధ రకాల వరి విత్తనములు అందుబాటులో ఉన్నాయని సంతబొమ్మాళి ఇంచార్జి మండల వ్యవసాయాధికారి ఆర్.అప్పారావు తెలిపారు. రాయితీ విత్తనాలు కావలసిన రైతులు వారికి అందుబాటులో ఉన్న రైతు భరోసా కేంద్రాల్లో ముందుగా తమ తమ పేర్లు నమోదు చేయించు కోవాలన్నారు. ఎం టి యు 7029, ఎం టి యు 1224, ఎం టి యు 1061, ఎం టి యు 1064, ఎం టి యు 1121, బీపీటీ 3291, బీపీటీ 5204, ఎం టి యు 1318 మరియు ఆర్ జి ఎల్ 2537 రకాల వరి విత్తనాలు రాయితీ పై అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నమోదు చేయించుకున్న రైతు లకు రెండు రోజుల్లో రైతుభరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు పంపిణి చేస్తామని ఏ ఓ అన్నారు.

కింజరాపు అచ్చెం నాయుడును అభినందించిన
కలమట వెంకటరమణ బగ్గు రమణమూర్తి

పాతపట్నం, జూన్ 13, మేజర్‌న్యూస్: విజయవాడ కరెన్సీ నగర్ లో ఉన్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు రెండవ సారి రాష్ట్ర మంత్రివర్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన కింజరాపు అచ్చెం నాయుడు ని గురువారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియాజేసిన నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తి , శ్రీకాకుళం జిల్లా తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు కలమట వెంకట రమణ మూర్తి.

ఆకట్టుకున్న కోలాట ప్రదర్శన..
పేరంటాల ఉత్సవం సందడి

తెర్లాం, జూన్ 13, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పాముల వలస గ్రామంలో గురువారం అచ్చియమ్మ పేరంటాల ఉత్సవం ఘనంగా జరిగింది. ఈ ఉత్సవంలో కోలాట ప్రదర్శన అందర్ని ఆకట్టుకుంది. నూతనంగా నేర్చుకుని కోట శ్రీను నేతృత్వంలో మహిళలు అద్భుతంగా బిందెలతో ప్రదర్శన చేయడం ద్వారా ఉత్సవంలో పాల్గొన్న గ్రామ ప్రజలను ఆహుతులను అలరింప జేశారు. పలు గ్రామాల నుంచి వచ్చిన అతిథులు బంధువులు కోలాటం చేసిన మహిళలను అభిందించి కానుకలు అందించారు. పేరంటాల ఉత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామ ఉత్సవ కమిటీ నిర్వాహకులు సకల ఏర్పాట్లు చేసి కార్య క్రమం విజయ వంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు.

బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం

పాలకొండ, జూన్ 13, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బాలకార్మిక వ్యతిరేక మాసంగా జూన్ నెలలో నిర్వహిస్తున్న చైతన్య కార్యక్రమం నిర్వహించారు. ఇందులో

భాగంగా గురువారం ఉదయం సీతంపేట మండలం జిల్లేడుపాడు, కోడిశ గ్రామాల్లో జన చేతన సంస్థ నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ప్రో చైల్డ్ గ్రూప్ – క్రాఫ్ వారు రూపొందించిన "మనం నిబద్ధతతో చర్యలు తీసుకుందాం – బాల కార్మికత్వాన్ని అంతం చేద్దాం" గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి బగాది శశి భూషణ చౌదరి మాట్లాడుతూ దీనిపై పనిచేసే వ్యవస్థలు అమలుచేసే తీరుతెన్నుల లోపం కారణంగా బాల కార్మికులు వివిధ రూపాల్లో పెరిగారని, వారి కోసం ప్రభుత్వం ఆపరేషన్ ముష్కన్ లాంటి ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ వివిధ పథకాల ద్వారా వారిని ఆదుకునేందుకు కృషి చేస్తుందని తెలిపారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనా క్రమంలో ప్రభుత్వాలు చేపడుతున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. లేదంటే చట్టం ద్వారా జరిమానా, జైలు శిక్షలు ఉంటాయని పేర్కొన్నారు. ఇందులో భాగంగా జూన్ నెలాఖరు వరకూ గ్రామాలలో, పాఠశాలలో చైతన్య పరుస్తూ ర్యాలీ, పోస్టర్లు అతికించుట మొదలైన కార్యక్రమాలు చేస్తున్నట్లు చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.ఆనప, ఎన్. ప్రకాశ రావు, పి.శ్రీరాములు, ప్రశాంతి, పలువురు పిల్లలు, తల్లిదండ్రులు, యువత తదితరులు పాల్గొన్నారు... శశి భూషణ చౌదరి, కార్యదర్శి, జన చేతన.

హైందవ ధర్మాన్ని అందరూ పాటించేలా చూసుకోవాలి

అచ్చుతాపురం, జూన్ 13, మేజర్‌న్యూస్: మన పూర్వికుల నుండి పాటిస్తూ ఉన్న హైందవ ధర్మాన్ని ఎవరో చెప్పిన మాయమాటలు నమ్మి కొంత మంది మన ధర్మాన్ని విడిచిపెడుతున్నారని మనవారు అందరూ మన ధర్మాన్నే పాటించేలా చూసుకోవాలని "సమరసతా సేవా ఫౌండేషన్" సబ్ డివిజన్ ధర్మప్రచారకులు కొల్లి అప్పారావు అన్నారు. రాంబిల్లి మండలం అప్పన్నపాలెంలో గురువారం ఇంటింటా ధర్మప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఆయన మాట్లాడుతూ ఒక కుటంబం లో కొంతమంది మన ధర్మాన్ని వీడితే వారికి కుటంబానికి సంబందం తెగి పోతుందని ఏ శుభకార్యాం అయినా అశుభకార్యం అయినా కలిసే అవకాశం లేకుండా పోతుందని సఖ్యతలేక కుటంబాలు విడిపోతున్నాయన్నారు. అనంతరం ఇంటింటి స్టిక్కరు అతికించి ,కరపత్రం అందజేయ టం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ ధర్మప్రచారకులు కొల్లి అప్పారావు , మండల కమిటీ సభ్యులు శేశెట్టి అప్పారావు, లాలం సన్యాసిరావు, లాలం రాజు జూ రెడ్డి భవాని లాలం పద్మ, లాలం సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ప్రభావతి

మాడుగుల, జూన్13, మేజర్‌న్యూస్: తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గొల్లవిల్లి ప్రభావతి తన పదవికి గురువారం ఉదయం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని జిల్లా బిసి వెల్ఫేర్ ఆఫీసర్‌కి అందించినట్టు విలేకరులకు తెలిపారు. తనకు ఈ పదవిని ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడుకు ప్రభావతి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రైవేట్ పాఠశాలలు తనికీ చేసిన విద్యా కమిటీ

కొత్తూరు, జూన్ 13, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యా శాఖ నియమించిన కమిటీ విద్యా శాఖ ఆదేశాలు మేరకు కొత్తూరు మండలంలో పలు ప్రైవేట్ పాఠశాలలను గురువారం తనికీ చేసింది. శ్రీ రాజ్ శ్రీనివాస్, మరియు మహర్షి విద్యాలయ స్కూల్స్ తనికీ చేశారు. విద్యాశాఖ నియమించిన కమిటీ లో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు లు వై గోవిందరావు, మండల విద్యాశాఖాదికారి సిహెచ్ గోవింద, యం ఆర్ సి కార్యాలయం డేటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ ఉన్నారు.ప్రైవేట్ పాఠశాలలో మౌలికవసతులు ఉన్నాయా లేదా అన్నవిషయం కమిటీ పరిశీలించింది.పాఠశాలలకు ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా లేదా అన్న విషయం తో సహా మౌలిక వసతులు రికార్డులు నిర్వహణ గూర్చి పరిశీలించారు.విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేయరాదనీ హెచ్చరించారు. అదేవిధంగా విద్యార్థుల నుండి అధిక ధరలకు పుస్తకాలు అమ్మరాదనీ అన్నారు. తనికీ నివేదికను విద్యాశాఖ ఉన్నతాదికారులకు అందజేస్తామని తనికీ అధికారి గోవిందరావు వెల్లడించారు.